45 No. M. 2590 ౫ October 1932

# ఆనందబోధిని

సర్వవిషయముల
చర్చజేయుమాసపత్రిక

—(o)—

NOV 1932

ధరణీచక్రము దిర్దిరం దిరుగ దిగ్దంతావళ శ్రేణికం
ధరము ల్గ్రొగ్గవడం దిశావలయ ముత్కంపంబుగా నీబలం
బురలంబాఱంగ భీష్ముపైఁ గవిసె రౌద్రోద్రేకముం జూపి ఖే
చరలోకంబును సంచలింప హరి చంచచ్చాహు ఘోరాకృతిన్.

—మహాభారతము.

తంతి విలాసం॥ 'ఆనందబోధిని' విడిప్రతి 0–2–0.] "ఆనందబోధిని" కార్యాలయము, సాకారుపేట, మదరాసు. టెలిఫోను నెం. 3005. సం॥ చందా 1 రూ॥

# అమృతసంజీవి లేహ్యాము అయఃకాంత భస్మము.

**అనేకులు భుజించి వారివారి మేహరోగములను పోగొట్టుకొని దేహదారుఢ్యముగలిగి ప్రవర్తించునది.**



హిందూదేశమునందు నానా రోగములచే దుఃఖించుచు అధైర్యము చెందిన మనుజుల యొక్క వ్యాధులను నివర్తిచేసి ఆరోగ్యమును కలుగ జేయుటకై యీ లేహ్య భస్మములను అనేక ద్రవ్య కర్పులతో తయారుచేసి బీదలు మొదలు ఘనవంతులు సహితము భుజించుటకు మా విలువగల అవుషధములను స్వల్పక్రయమునకు విక్రయించు చున్నాము. యీ లేహ్యభస్మములు స్వర్ణరజిత నవరత్న భస్మంబులచేతను, మకరధ్వజ శతస్ఫుట అభ్రక సింధూరములచేతను, అపూర్వ మూలికల చూర్ణంబులచేతను, కస్తూరిమిళితంబులగు పొడులచేతను చేయఁబడిన సిద్ధౌవుషధము. యీ ఔషధమును సేవించి ఆరోగ్యవంతులగుదురని దేవుని సదా ప్రార్థించుచున్నాము నూ లేహ్య భస్మములు సంజీవినంటిది. ఈదివ్యౌషధము వృద్ధ కౌమారదశలయందు ఇంద్రియ నష్టముగలిగినను, ఇంద్రియము పలచనబడినను, దీనిని ఒకమండలము అనగా 48 రోజులు సేవించినచో ఆశ్చర్యము కలుగునట్లుగా శుక్లమునువృద్ధిపరచి యౌవనంవతులుగజేసి సకలసుఖముల ననుభవింప తగినశక్తి నిచ్చును, ఈలేహ్యభస్మములు లోహము, కాంతము, రాతినారభస్మము, అయస్సింధూరము, వంగభస్మం, కుంకుమపూవు, గోరోజనం, పచ్చ కర్పూరం, బంగారు, అంబరు, బాదముపప్పు, ప్రత్తిపప్పు, సారపప్పు, పిస్తాపప్పు, అక్రోట్ పప్పు, శీల్ కూజాపప్పు, దోసవిత్తులు గుమ్మడివిత్తులు, సిరుగొబ్బివిత్తులు, ముల్లంగివిత్తులు, ఉత్తరేణివిత్తులు, పిల్లడుగువిత్తులు, సాలామిస్రి, సపేత్ మిస్రి, భోజతాల్ మిస్రి, సురంజాన్, ఆవునెయ్యి, కొండతేనె, ఆవుపాలు మొదలగునవి అన్నియును చేరి శాస్త్రప్రకారము స్త్రీలు, పురుషులు సేవించుటకు వీలగునట్లు తయారుచేసి మిక్కిలి స్వల్పధరకు విక్రయించుచున్నాము. ఈ దివ్యౌషధమును 48 రోజులు సేవించునెడల యౌవనమునందు కేవల స్త్రీలోలురై యుండుటచేతను, దేహపటుత్వము సత్తువలేనివారై జీర్ణశక్తిలేక బలముడిగి జ్ఞాపకశక్తిలేక సంభోగవాంఛ బొత్తిగా లేనివారల దుఃఖమునుపోగొట్టి శుక్లమునువృద్ధిపరచి యౌవనవంతులుగ చేయుటయందు ప్రసిద్ధికెక్కినది.

ఈ ఔషధము నపుంసకత్వము, త్వరిత స్ఖలనము, స్వప్నస్ఖలనము, లింగముయొక్క అశక్తతనుపోగొట్టి నరములకు బలమిచ్చును, దేహమునకు తేజస్సు కలిగించును, ఈ లేహ్యభస్మములు ఉష్ణవాయువు, పార్శ్వవాయువు, పైత్యమైకం, నోటనీరూరుట, బసరుబడుట, తలత్రిప్పుట రొమ్మునొప్పి, కాళ్లుచేతులుపోట్లు, మేహకాక, మేహతెలుపు, దగ్గు, ముఖవాతము, బహుమూత్రం కామిల, కాళ్లుచేతులు అశక్తి మొదలైనవి నివర్తించి ధాతువునుగట్టిపరచి సౌఖ్యమును కలుగ చేయును. ఈ ఔషధమును వ్యాధిగల వారే సేవింప వలెనని లేదు, మంచి సౌఖ్యముగలవారు కూడ సేవింపవచ్చును. వీటిచే సంపూర్ణధాతు వృద్ధికలిగి సంభోగ సుఖములను అనుభవించుట యందు చెప్పనలవికాని ఆనందమును పొందించును.

ఈ ఔషధము శుక్లస్రావము, సోమరితనం, మందబుద్ధి, అశక్తి, చిరకాలముగనుండు క్షీణ, నొప్పులు, సుఖసంకటములు నివర్తియై శరీరమునకు బలమును, ఆరోగ్యమును, దీర్ఘాలోచన ఇంద్రియ పుష్టి, వాక్చాతుర్యము, ముఖవర్చస్సు కలిగించును.

ఈ కాలమునందు పురుషులు స్త్రీలు యౌవనకాలములో మితిమీరిన ప్రపంచసుఖములలో మునిగి వ్యాధులవల్ల అనేకమంది సంతానహీనులగుచున్నారు. అట్టివారలు మా లేహ్యభస్మములను సేవించిన చీమువంటి ద్రవమునుబట్టి సమస్తమైన అంటువ్యాధులనుఖండించి సంతానమునువడసి సంతోషించుచుందురు.

48 రోజులు 1-మండలమునకువచ్చు అమృత సంజీవిలేహ్యము అయఃకాంతభస్మము.
వి. పి. చార్జితో సహా వెల 4-0-0

24 రోజులు ½ మండలమునకువచ్చు అమృత సంజీవిలేహ్యము అయఃకాంత భస్మము
వి. పి. చార్జితో సహా వెల 2-2-0

**విలాసము.—లేహ్యం డిపో, నెం. 44, నంబులైయర్ వీధి, సౌకారుపేట, మదరాసు.**

# ఆనందబోధిని.

సర్వవిషయముల చర్చజేయు మాసపత్రిక

**వినదగు నెవ్వరు చెప్పిన వినినంతనె వేగపడక వివరింపదగున్ ।**
**కని కల్ల నిజము దెలిసిన మనుజుడె పో నీతిపరుడు ॥**

| సంపుటము 3 | ౧౯౩౨-వ సం॥ సెప్టెంబరు ౧-వ తేది, మదరాసు | సంచిక ౫ |
|---|---|---|
| **Vol. 3.** | **Madras—1st October 1932** | **No. 5** |

1 NOV 1932

## జై, మహాత్మా జీ!

మహాత్ముడు తాను మరణించు వఱకును, నిరశన వ్రతదీక్షను బూనుదునని భీష్మప్రతిజ్ఞను గావించినంత నిలోకమంతయు దద్దరిల్లినది. ప్రజాహృదయము సంక్షుభితమైనది. మహాత్మునియొక్క ప్రచలితాత్మశక్తిజ్వాలలం గని ప్రజాకోటి భయాశ్చర్యవిషాదములకు లోనై "మహాత్మా, శాంతింపుడు; శాంతింపుడు" అని వేయివిధములుగ ప్రార్థించిరి. కాని సర్వదా, పతితజనోద్ధరణకై కంకణము గట్టుకొని, వారికై తన ప్రాణములను గూడ సమర్పించుటకు సంసిద్ధుడుగ నున్న మహాత్ముండందుల కొడంబడునా?

మహాత్మునికి పతితజనులగు నస్పృశ్యులయెడ నెంతటి యపారప్రేమాతిశయము గలదో చూడుడు. "పతితులైన యమాయకులగు నస్పృశ్యు లెల్లప్పుడు నామనోవీధి యందు గాన్పించుచునేయుందురు. నేనివిషయమును పూర్తిగ గ్రోలియుంటిని" అనెను. తానుగూడ యిచ్ఛాపూర్వకముగ నస్పృశ్యుడనైతినని బాహాటముగ వెల్లడించెను.

ఇటీవల రౌండుటేబిలు సభలో మహాత్ముడు అస్పృశ్యులకు ప్రత్యేకనియోజక వర్గము లేర్పఱచు సందర్భమున నట్టివానిని నిరోధించుటలో తనప్రాణములనైన నొడ్డుటకు వెనుదీయనని నుడివిన నాడు అంబేద్కరు ప్రభృతులు అదియొక యుద్వేగపూరితమగు మామూలు మానిసి యాడు పలుకని యెంచిరేగాని మహాత్మునిపలుకు లమోఘములని వారు గుర్తింపరైరి. మహాత్ముడు బ్రతుకునది, మరణింప సమకట్టునది యస్పృశ్యతాపిశాచమును సమూలముగ విధ్వంస మొనర్చుటకే యని వారి కప్పుడు తెలియక పోయెను.

తత్ఫలితముగ, బ్రిటిషు ప్రభుత్వము వారు తమ సాంఘిక సమస్యా పరిష్కారమున అంబేద్కరుగారుతప్ప తక్కిన నిమ్నజాతులవారందఱు "వద్దు మొఱ్ఱో" యను

చుండినను వారికి ప్రత్యేకనియోజక వర్గము లేర్పఱచి, తద్ద్వారా, హిందూసంఘము నందుండిన నిమ్నజాతులవారిని తత్సంఘమునుండి విడగొట్టి, హిందూజాతిని భిన్నభిన్నములుగ జేయ నుద్దేశించిరి.

అది యెఱింగిన మహాత్ముని యాత్మ సంక్షుభితమై, ప్రచలిత మాయెను. తత్క్షణమే మహాత్ముడు, ఆనాడు సభలో నుడివినట్లు, ప్రభుత్వమువారు..అస్పృశ్యులకు ప్రత్యేక నియోజక వర్గములను రద్దుజేయవలెననియు, దానివలన హిందూ సంఘమున కెట్టి విచ్ఛిత్తి కలుగబోవునదియు విస్పష్టముగ వివరించుచు, నట్టి ప్రత్యేక నియోజకవర్గపు టేర్పాటు రద్దు కాబడనిచో, తాను నిరశనవ్రతదీక్ష బూని ప్రాయోపవేశ మొనర్తునని నుడివెను.

ఆరీతిగనే సెప్టెంబరు మాసము 20 వ తేదీనాడు మహాత్ముడు నిరశన ప్రాయోపవేశ దీక్షను ప్రారంభించెను. అప్పుడు భూచక్రమంతయు నొకసారి దిర్దిర తిరిగినది. ప్రజా హృదయములు పరితప్తములై యెల్లెడల హాహాకారములు చెలరేగినవి. గాంధీ శిష్యకోటిలో గొందఱు గాంధీజీతోబాటు తాము ను నిరశనవ్రతము పూని ప్రాయోపవేశ మొనర్చుటకు తలపడిరి. సబర్మతీ యాశ్రమవాసులు విచారోద్రేక భరముచేత నశ్రుపూరితనయనులై "స్వామీ, నీవ స్తమించినచో నీభక్తుల మగు మాకేది దిక్కు" అని వేయువిధముల వాపోవదొడగిరి. అట్టియెడ భక్తవాత్సల్యము గల నామహాత్ముడు దరహాసితవదనార విందుడై "నా నిరశన వ్రతమునకు మీరారాటపడవలసిన పనిలేదు. మీరు నాతోబాటు నిరశనదీక్ష బూనరాదు. నానిరశన వ్రతమును మీరొక పండుగగ తలంపవలెను." అని సందేశ మొసంగెను.

మహాత్ముడు నిరశన ప్రాయోపవేశ దీక్షకు గడంగెనని తెలిసిన వెంటనే భారతావనియం దెల్లెడలను హరతాళములు, సభలు, దైవప్రార్థనలు జరిగినవి. దేశీయ ప్రముఖులంద ఱైక్యకంఠముతో "మహాత్ముని బ్రతికింపవలయును. మన మహాత్ముడు మనకు దక్కవలెను" అని యెలుగెత్తి చాటుచు బొంబాయిలో సమావేశమైరి. దేశమందు వివిధప్రాంతముల నుండు అస్పృశ్యులు గొప్పగొప్పసభలు చేసి "మహాత్ముడే మానాయకుడు; మాశ్రేయోభిలాషి. హిందూసంఘమునుండి మమ్ములను ప్రత్యేక నియోజక వర్గముల ద్వారా విడదీయుటకు మే మెంతమాత్రము అంగీకరింపము" అని యుద్ఘాటించిరి.

బొంబాయిలో విద్యుద్వేగముతో నాయకులు పండిత మదన మోహనమాలవ్యాగారి యధ్యక్షత క్రింద సమావేశమై చర్చలు సాగించిరి. ఇట్లుండఱు మహాత్ముని ప్రాణరక్షణకై తహతహలాడుచుండ తొలుత స్థాణువై శఠించి తాను పట్టిన కుందేటికి మూడేకాళ్ళనిన డా॥ అంబేద్కరుగారు తుదకు గాంధి గారితో సామరస్య పరిష్కారమునకు గడంగిరి.

ఎరవాడ చెరసాలావరణయందు గల యొక మామిడిచెట్టుక్రింద శయ్యోపవిష్టుడై యుండగ నాయకులందఱు అతనిని బరివేష్టించి, నిమ్నజాతుల వారికి సమష్టి నియోజక వర్గములద్వారా రాష్ట్రీయ శాసన సభలలో ప్రత్యేక పఱచవలసిన స్థానములను గూర్చి తామింతకు బూర్వము గావించుకొనిన యొడంబడికను మహాత్మునికెఱింగించిరి. ఆవార్తను వినగనే మహాత్ముని వదనము సంఫుల్లమయ్యెను. తదుపరి నాయకులందఱు గాంధిమహాత్ముని మెకూట యీయొడంబడికపైని సంతకము బెట్టిరి. తత్క్షణమే తద్విషయమై మార్గోనాల్డు మంత్రిగారికి తంతివార్తమూలముగ దెలియబఱచిరి. అందుపైని బ్రిటిష్ప్రభుత్వమువారు తమ సంపూర్ణామోదమును దెలిపిరి. అది విని మహాత్ముని హృదయ సంచలనము చల్లబడెను.

ప్రభుత్వమువా రొడంబడిక నామోదించిరను సంతోషవార్తతో రవీంద్ర కవీంద్రుడు ఱెక్కలు గట్టుకొని గాలిమీద తేలివచ్చినట్లు ఎరవాడ చెఱసాలయందు వ్రాలి ఆనందాశ్రుపూరిత లోచనుడై యొక్కసారి మహాత్ముని కౌగలించుకొనెను. అట్టియెడ వారిరువురి సమాగమమును జూచి యానందాశ్రువు [illegible] దెవరు?

పిదప రవీంద్రుడు తన గీతాంజలినుండి యొక గీతమును పాడెను. ఖైదీ యొకడు మహాత్మునికి ప్రియతమమైన "వైష్ణవజనతో" యను పాటను పాడగ నచ్చట గల వారందఱును పాడిరి. మహాత్మునికి బిడ్డలన్న నెంతయో గౌరవము. కనుక యచ్చట గల బిడ్డలందఱికి పండ్లు పంచి పెట్టబడెను. తర్వాత కమలాదేవిగారు రెండు కమలా పండ్లరసము నొకగ్లాసులో పిండి కస్తూరిబాయిగారికివ్వ నామె కంపిత కరములతో తనభర్తయగు మహాత్మునికందివ్వ మహాత్ము డారసమును స్వీకరించి త్రాగెను. ఆ దృశ్యము చూచి తీరవలయునుగాని వర్ణించుట యసాధ్యము.

ఈవార్తను వినగనే భారతావనియంతయు చల్లబడెను. ప్రజానీకమంతయు జయజయధ్వనులను మిన్నుముట్టజేసిరి. ఇంగ్లాండునందును, తదితర విదేశములందును గల మహాత్ముని మిత్రబృందమువారు తంతీమూలమున తమ సంతోష పారవశ్యమును తెలియబఱచిరి. భారతావనియంతయు నెన్నడు నెఱుగని మహోత్సవానందమును జెందెను.

ఇంతటి మహత్పరిణామమునకు గారణ మేమి? 'అగ్నిశిఖయుంబోలె నంటను డాయను—'యనునట్టి సనాతనధర్మోజ్జ్వలమూర్తియు శిష్టాచారసంపన్నుడు నగు శ్రీ పండిత మదనమోహన మాలవ్యాగారు, అస్పృశ్యులకు సమాదరణభావముతో తన స్వగృహమందలి దైవమందిరమునందు ప్రవేశ మిచ్చెడి యాశ్చర్యసంఘటమునకు మూలకారణ మెద్ది? గత రౌండుటేబిలు సమావేశమునుండియు అస్పృశ్యులకు ప్రత్యేకనియోజక వర్గములే యావశ్యకములని పట్టుబట్టి నిన్నటివఱకు నొకేపట్టున నుండిన డా॥ అంబేద్కరుగారు మహాత్ముని సందర్శించగనే యంతలో సౌమ్యరూపమును దాల్చి సమరసభావోపేతు డెట్లయ్యెను? తరతరములనుండియు మూయబడిన దేవాలయ కవాట

ము లిప్పుడు తెలుపబడి యస్పృశ్యులకు స్వాగత మిచ్చుచున్న వేల? అస్పృశ్యులు కన బడిన యామడదూరము తొలగిపోయెడు సనాతను లిప్పుడు అస్పృశ్యులయెడల యాదర సోదరభావములు నెలకొల్పుట యెట్లు పొసగెను? ఎప్పటినుండియో పాతాళలోకము వఱకు శాశ్వతముగ వ్రేళ్ళు పాతుకొని పోయిన యస్పృశ్యతా విషవృక్ష మొక్కసారి పతనమంద నుండుట యెట్లు కలిగెను?

అహో, మహాత్ముని యాత్మశక్తి వర్ణనాతీతము. మహాత్ముని తపోమహిమ అమోఘము, అతీతము, అమోఘమయము. నిక్కముగ గాంధీమహాత్మ ఈకలియుగమున ధర్మసంస్థాపనార్థ మవతరించిన మహాపురుషుడనియే చెప్పవలయును. కాకున్న వారముదినములలోపల భారతావనియం దింతటి మహత్పరిణామము పొసగుట యసంభవము. అట్టి మహాత్ముని గన్న మనభారతభూమి యెంతయు భాగ్యవతి. మహాత్ముడు మన దేశమున జన్మించినందులకు మన మెంతయు గర్వింప వలసియున్నది.

ఈసందర్భమును పురస్కరించుకొని, మహాత్ముడు కోరునట్లుగ మహమ్మదీయ సోదరులు నేకీభవించినచో నప్పుడు భారత జాతి యెంతయు నొక్కటై భేదమేమియు లేక యచంచలమై యుండును. అప్పుడు మనదేశము సర్వతోముఖముగ నభివృద్ధి నొంద గలుగుట తథ్యము. అట్టి శుభదినము నచిరకాలములో మనము గాంచ గల్గుదము.

ఇట్టి యద్భుతశక్తి ప్రభావము గల మహాత్మునియొక్క మహిమను బ్రిటీషు ప్రభుత్వమువారు ప్రత్యక్షముగ జూచియు, మరల మొప్పతి యాట నాడ నారంభించిరి. మొన్నటిదినమున మహాత్మునితో నాయకులు కొందఱు సంభాషించుటకై వెళ్ళుచుండగా నిరోధింపబడిరి. అట్టిచర్యను జూచి వారు భ్రమనొందిరి. మహాత్మునికెంతయు నాశ్చర్యము కలిగెను. "ఇకమీదట సందర్శకులను ఉత్తర ప్రత్యుత్తరము లనుగూర్చి మీకివ్వబడిన ప్రత్యేక సౌకర్యములు రద్దుచేయబడినవి" అని గతనెల 29న తేదీ మధ్యాహ్నము 12 గంటలకు జెయిలు అధికారి నోటిమాటగ తెలిపెను. తదనుసరణముగ బంధువర్గము వారికి మహాత్మునికి పరిచర్య లొనర్చుట కవకాశము లభింపకపోయెను. ఇట్టి చర్యవలన ప్రభుత్వమువారు మహాత్మునితో సంప్రదించి, రాజ్యాంగ వ్యవహారపరిష్కారమును గావించుకొనెడి సదవకాశమును జారవిడిచిరి. దేశమంతయు ప్రభుత్వమువారు మహాత్ముని కారాగార విముక్తు జేసి యాయనతో సంప్రదించి రాజ్యాంగ వ్యవహారము పరిష్కరింతురని యాతురతతో వేచియుండ తద్విరుద్ధముగ ప్రభుత్వము వారు ప్రవర్తించుట యెంతయు విచింత్యనీయము. ఇప్పటికైనను ప్రభుత్వమువారు పరిస్థితులను బాగుగ నవగాహన మొనర్చుకొని తదనుసారముగ ప్రవర్తింతురు గాక.

—o—

# మిర్చి-మసాలా—

(ప్రపంచవీక్షణ)

<u>ధన్యుడు, కేలప్పన్!:</u>—కేరళరాష్ట్రము నందలి గురునాయూరులోని శ్రీకృష్ణదేవాలయ కవాటములను అస్పృశ్యులకుగూడ తెరరబడవలెనను దృఢసంకల్పము తోడ గత సంవత్సరము నవంబరునెలలో కేలప్పన్‌గారు ఆదేవాలయమునెదుట తల వలంటీరు దళముతో సత్యాగ్రహమును ప్రారంభించిరి. తత్సందర్భమున ధీరుడగు కేలప్పన్‌గారు అచ్చట యాశ్రమమును స్థాపించి, సభలమూలమున నాతటను అఖండ ప్రబోధమును గావించిరి. ఇట్టి ధీరోదాత్తుడగు కేలప్పనుగారియొక్క యఖండ సేవా దీక్షా పరత్వమును గాంచి లోకమాతయు కన్ను విచ్చి కేరళరాష్ట్రమునాక కేంద్రీకరించినది.

ఆ రాష్ట్రమునందు నీయస్పృశ్యతావిషవృక్ష మన్నిప్రాంతములకంటెను బలకరమై స్థిరపడిపోయినది. అట్టిచోట కేలప్పన్‌గారు, తమ నైతిక బలముచేత సమరము సల్ప సమకట్టిరి.

ఆ దేవాలయము, కళ్ళికోట రాజగు జామొరీనుగారి యధీనముక్రింద కలదు. జామొరీనుగారు నంబూద్రి వైదిక బ్రాహ్మణ నాయకులు. ఇన్ని నెలలనుండి కేలప్పన్‌గారు శతవిధముల ప్రయత్నించుచుండినను జామొరీనుగారు మాత్రము దేవాలయములోనికి అస్పృశ్యులను రానిచ్చుట కిషణ్మాత్రమేనియు సమ్మతింప డాయెను.

జామొరీనుగారి హృదయ కాఠిన్యమును గాంచినకొలది కర్మయోగి యగు కేలప్పన్‌గారి హృదయము మఱింత సంచలింపదొడంగెను. అహర్నిశలు, పతితు లగు నస్పృశ్యులకు కృష్ణదేవుని సందర్శన మొసంగజేయుటకై శతవిధముల పాటుపడసాగెను.

ఇంతలో గత మాసము 20వ తేదీన మహాత్ముడు, బ్రిటిషు ప్రభుత్వ సాంఘికపరిష్కారమున నిమ్నజాతులకు ప్రత్యేకనియోజకవర్గము లేర్పఱుపబడి తద్ద్వారా, వారిని హిందూసంఘమునుండి విడగొట్టు పద్ధతిని గాంచి నిరసించి, ఆవిషయమై ప్రభుత్వము వారు నిమ్నజాతులకు ప్రత్యేక నియోజకవర్గములను రద్దుచేయునంతవఱకు నిరశన ప్రాయోపవేశ దీక్షను బూనుటకు ప్రారంభించెను.

ఆనాడే కేలప్పన్‌గారు, అస్పృశ్యులను గురువాయూరు దేవాలయములోనికి దేవాలయాధికారులు రానిచ్చునంతవఱకు తాను నిరశనవ్రతము పూని ప్రాణములను గూడ విడతునని తద్వ్రతారంభమును ఆదేవాలయము నెదుట సాగించిరి. స్థిర సంకల్ప దీక్షతో కేలప్పన్‌గారు దేవాలయము నెదుట అన్నాహారములను మాని ఎండకు నెండుచు వానకు తడియుచు నేలపైన పరుండియుండుటను గాంచినంతనే కేరళరాష్ట్ర మంతయు దద్దరిల్లిపోయెను. ఆరాష్ట్రమునందలి పెక్కు ప్రాంతములనుండి తీర్థప్రజవలె కేళప్పన్‌గారి సందర్శనార్థము ప్రజలు తండోపతండములుగ రాసాగిరి.

భారతదేశమును దెచటనో యొకమూల కేలప్పన్‌గారు నిరశనవ్రత మూని రని నంతనే భారతదేశమంతట నుత్కంఠ నావిర్భవించుటకు గతమేమి? అయ్యది యతని యొక్క ప్రచలితాత్మ శక్తియే.

కేలప్పన్‌గారి తీవ్రనిరశన దీక్షాస్థ భారతాననియామక పత్రికల కెగ్రాకినది. తత్క్షణమే, మాలవ్యా రాజగోపాలాచారిగార్లు నిరశనవ్రత దీక్షను విరమింపవలె నని తంత్రీవార్తలమూలమున నతనిని కోరిరి. కాని కేలప్పన్‌గారుమాత్ర మామాటల కంగీకరింపరైరి. ఇంకను పెక్కుమంది పెక్కువిధములుగ ప్రార్థించినను ఆయన తనదీక్షను వీడక, కృష్ణపక్ష చంద్రునివలె నానాటికి సుష్కించుచు డగ్గుచుండెను. ఆతనిస్థితిని జూచి యచ్చటి ప్రజలందఱు శోకవ్యాకులితులైరి.

ఈవార్త నాయకుడగు మహాత్మాజీకి తెలిసెను. వెంటనే మహాత్మాజీ తంత్రీ వార్తల మూలమున నతని నిరశనవ్రత దీక్షావైఖరిని తెలిసికొనిన పిదప, నతనిని నిరశనవ్రతదీక్షను మానవలెననియు, మూడు నెలలవఱకు దేవాలయాధికారుల కావిషయమై గడువీయవలెననియు నుడువుచు వీలైన, తానుగాని లేక మాలవ్యాగాని యాప్రాంతములకు వత్తుమనియు ననిన మీదట యాశ్రితుడు నాయకుడగు మహాత్ముని యాజ్ఞకు నెదురాడలేక శిరసావహించి, తనదీక్ష నుపసంహరించెను. ఆహా! ధన్యుడు, కేలప్పన్!

<u>మ్రింగరాని మిడిగుడ్డు:</u>—డీవెలరా, గాంధీమహాత్ము లిరువురును బ్రిటిషువారి పరిపాలనకుమాటిమాటికి యాతరాయములను గల్పించుచున్నారని న్యూసుక్రానికలుకు స్పెండరుగారు వ్రాయుచు, వీరిరువురును హేతువాదములకు లొంగువారు కారనియు, పరిపాలనావిధానమునకు ప్రబలాటంకులుగ నున్నారనియు నుడువుచు నిట్టిస్థితిలో బ్రిటిషువారు లొంగి పోకూడదనియు హెచ్చరించిరి.

ఇట్టివారు బ్రిటిషుప్రభుత్వమువారికి హితోపదేశకులుగ నుండినచో నిక బ్రిటిషు ప్రభుత్వ పరిపాలనయొక్క భావి పరిణామ మేవిధముగ నుండునో వేఱే చెప్పనక్కఱ లేదు. మితిమీఱిన సామ్రాజ్యపు దర్జా, సామ్రాజ్య దురభిమానమును గలిగిన స్పెండరుగారికి నిజమగుస్వదేశాభిమానము, స్వదేశభక్తి గలిగిన డివెలరా గాంధీమహాత్ములు వింతపురుషులుగను, వారి చర్యలు వింతచర్యలుగను కనిపించుటలో నాశ్చర్యమేమియు నుండదు. సర్వదా పుట్టుకతో బ్రిటిషువారు పాలకులనియు, ఐర్లండు హిందూదేశముల వారు పాలితులనియు వీరు గాఢముగ దురభిప్రాయులైయుండుటచే డివిలెరా, గాంధీ మహాత్ములు మ్రింగరాని మిడిగుండ్లై కనబడుటలో వింతయావంతయు నుండదు. తమకు గల విపరీత సామ్రాజ్యాభిమానమునువీడి, స్వచ్ఛందమనస్కులై డివెలరా, గాంధీ గార్లను వీక్షించినచో నప్పుడు స్పెండరుగారికి యిరువురియొక్క సత్సంకల్పత్వము, దృఢ నిశ్చయము, నిష్కళంక దేశాభిమానము, ప్రజాసేవాసక్తి దర్పణమునందువలె గోచరమై, వారు తమ యభిప్రాయములు నిరాధారములని గ్రహింపగలరు.

# పోలేరమ్మ ఎవరు?

ఆంధ్రదేశమునందలి పెక్కుజిల్లాలలో పోలేరమ్మజాతరలు ప్రబలముగ జరుగు చుండునుగదా! ఆసందర్భమున ప్రతివత్సరము పెక్కువేల దున్నలను, మేకలను బలి యిచ్చుట పరిపాటిగ నున్నది. కాబట్టి యాపోలేరమ్మ యెవరో, యామెనుగూర్చిన పూర్తి కథనమేమియో తెలిసిన ఆంధ్రులు మాకు దయతో దెలియబఱచ ప్రార్థితులు.

సి. ఎస్. మల్లినాథ్‌గారు,
జీవకారుణ్య సంఘకార్యదర్శి,
436, టంకసాలవీధి,మదరాసు,



సాహెబు:—మిమ్ములను కలిసికొని నందులకు నాకు చాలాసంతోషముగ నున్నది. మిమ్ములను గుఱించి నేనెంతయో వినియున్నాను.

నియ్యోగి:—నన్ను గుఱించి నీవేమి వింటివి? వానిలో దేనినైన యొకదానిని ఋజువు చేయగలవా?



పట్టణవాసి:—శాస్త్రిగారూ, అమావాస్య యెప్పుడూ?

చెవిటిశాస్త్రి:—అయ్యా, నేను పరాయి వూరివాణ్ణి. నన్ని పట్టణపుసంగతిని యడిగిన నేనేమి చెప్పగలను?



బిచ్చగాడు:—అయ్యా, ఒకదమ్మిడీ ధర్మము చేయరాదా?

దాత:—ఓరీ, ఆలాగే చేసెదను. కాని యీపది రూపాయలనోటుకు చిల్లర తే.

# భైరవమూర్తిగారి బండారం

బి. టి. నరసింహాచార్యులుగారు

కీ॥శే॥ చెప్పాల భైరవమూర్తిగారు వొకమైలు దూరంలో వుండగానే జనం అంతా "అదుగో భూతవైద్యుడుగారు వొస్తున్నారు" అని నిమిషంలో గుర్తుపట్టేశేవాళ్లు. పొడుగైన విగ్రహం. కుడించిన పిప్పళ్ల బస్తాలాంటి దేహసౌష్టవం. నిగనిగలాడే కృష్ణవర్ణం. మొఖాన సూర్యబింబం అంత కుంకం. పక్కిత్తిగడ్డ పరంజ్యోతి. తల కొక పద్నాలుగుమూళ్లు మాసిపోయిన జరీతలపాగా. అకుపచ్చని శాలువా. చెవులకు మకరకుండనాలు. చేతులికి సువర్ణ కంకణాలు. కాలికి వీరరాఘవస్వామి వెండికడియం. కళ్లకు రెండుప్రక్కల తాడు కట్టిన సులోచనాలు. ఇవన్నీ చూస్తే ఆభూతగణాధి నాధుడైన సాక్షాత్ శ్రీయపరభేతాళావతారమే. ఆయన్ని చూసేటప్పటికి ఎన్నియేళ్ల పట్టి పట్టివున్న మొండిలంబాడీదయ్యమైన పారిపోవలసిందే. మంత్రశాస్త్రంలో ఆయన్ని ఢీకొనేవాడు వేఱొకడు లేడు. భూతప్రేత పిశాచశాకిఢాకినీకోలాహలాలు ఆయనముందు హనుమంతుడి ముందఱ కుప్పిగంతులే. ఆయన పేరు పుటూరు, కురుమద్దాలి, పెదమద్దాలి, ఎద్దనపూడి, భట్లపెనుమర్రు మొదలైన గ్రామాలలో దండోరా అయిపోయింది. అధికంగా స్త్రీలు ఆతనిదగ్గఱకు వచ్చి దయ్యాల్ని వొదిలించుకొని పోతూండేవారు. కట్నాలు కానుకలు వేనకువేలు సంపాదించాడు. కాని "కాల మొక్కరీతి గడుపదగునే" అన్నట్లు ఆయనకు కానికాలం వొచ్చి వెంకమ్మకి పట్టిన దయ్యాన్ని వొదిలించడానికి వొప్పుకున్నాడు.

వెంకమ్మది నడిమివయస్సు. ఆమె కోటయ్య పెళ్లాం. కోటయ్యకట్టి అమాయకుడు. పూర్వకాలపు మనిషి. దూదూబసవన్న అంటే తలకాయ వూపే రకం. ఎద్దనపూడిలోకల్లా డబ్బుగల ఆసామి. ఆవూళ్లో ఆతనిదివొక్కడిదే డాబాయిల్లు. ఆతనికేం సంతానంలేదు. సంతానం లేనికొరత ఆదంపతులిద్దఱిని చాలా బాధించింది. అనేకమందుమాకు లిప్పించాడు. అనేకయాత్రలు సేవించాడు. అనేక దేవుళ్లకి మొక్కుకున్నాడు. కాని అన్నీ నిష్ఫలాలయాయి. ఆదంపతు లిద్దఱికి చాలావిచారంగా వుండేది.

వెంకమ్మ నడిమివయస్సులో వున్నా మంచి యౌవ్వనంలో వున్న యువతిలాగ వుండేది. దబ్బపండువంటి శరీరచ్ఛాయ. అవయవముల పొందిక చాలా అందంగా వుండేది. మంచిబిగువు గల శరీరం. అంత అందకత్తె అయినా పాపం ఆమె గుడికి తగిన పెళ్లామే. చాలా అమాయకురాలు. తెల్లవన్నీ పాలు నల్లవన్నీ నీళ్లు అనేరకం.

ఎద్దనపూడికి వొకసారి కీ॥శే॥ చెప్పాల భైరవమూర్తిగారు దయచేశారు. ఆయనరాక కోటయ్యకు తెలిసింది. ఆయన కరణంగారింట్లో బసచేశారని విని, అక్కడికి వెళ్ళి తనభార్య సంగతంతా చాలాజాలిగా చెప్పాడు. అదే విని భైరవమూర్తిగారు, కొంతసేపు ఆలోచించి "నీపేరేవిటి?" అని కోటయ్య నడిగాడు. అతివినయంతో "నాపేరు కోటయ్య" అని చెప్పాడు.

"మీయింటి పేరు?"

"నిమ్మగడ్డవారు"

"నీకెన్నేళ్లుంటాయి?"

"ముప్పై ఏళ్లు"

"నీకేమైనా ఆస్తి వుందా?"

"ఆఁ, ఏదో మీదయవల్ల కూటికి గుడ్డకు కొరతలేదు."

"అలా అంటే పనికిరాదు. నేనెందు కడుగుతున్నానో నీకు తెలియదు. నీకెంతఆస్తి వుందో వున్నది వున్నట్లుగా చెప్పాలి."

ఈమాటకి కోటయ్యకి "నా ఆస్తిసంగతి యీయన కెందుకు చెప్పా" అనే సందేహం కలిగిందిగాని "ఏమో, అలా అడగాలేమో, నేను నిజం చెప్పాలేమో" అనుకొని "నాకు అరవై యెకరాల మాగాని భూమివుంది. అదిగో ఆచెరువుగట్టు అవతల దిబ్బమీద కనబడే డాబాయిల్లు మాయిల్లే" అని అన్నాడు. భైరవమూర్తి అటువైపుకు తేరిపార జూచి "సరే, నీభార్యపేరేమిటి?"

"వెంకమ్మ"

"ఆమె కెన్నేళ్ళుంటాయి?"

"సుమారు ఇరవైఏడు, యిరవైఎనిమిది ఏళ్ళుంటాయండి."

"సరే. నీభార్యను నేనొకసారి చూడాలి. చూస్తేనేగాని యేంచెప్పడానికి వీలులేదు."

"చిత్తే; తమ రెప్పుడు దయచేస్తారు.?"

"ఇంకొక ఘంటలో వొస్తా"

అంతటితో కోటయ్య సెలవు పుచ్చుకుంటానని చెప్పి యింటికెళ్లాడు. తనభార్యతో యీ సంగతంతా చెప్పాడు. భార్య "ఆఁ, ఇదంతా యెందుకు? దేవుడిదయ వుంటే మనకు బిడ్డలు పుట్టగూడదా?" అని అంది. "అయినాయేమో, ఈయన చాలా గొప్పవాడని చాలామంది అన్నారు. ఏపుట్టలో ఏపాముందో యెవడు చెప్పగలడు?" అని సమాధానం చెప్పాడు. అంతటితో యిద్దరూ వూరుకొన్నారు.

తర్వాతకొంతసేపటికి కోటయ్యగారికి వాకిట్లో కిర్రుచెప్పులధ్వని వినబడింది. అప్పుడు కోటయ్య బయటికి వెళ్ళి భైరవమూర్తిగారిని సగౌరవంగా లోపలికి తీసుకొని వచ్చి, వొక యెత్తైన ముక్కాలి పీటమీద కూర్చోపెట్టాడు. అప్పుడు మన భైరవమూర్తిగారు భేషజమే తమరై పోయాడు. పదివేళ్ళ వుంగరాలు బాగా కనబడేలాగ రెండుచేతుల్ని తన రెండుమోకాళ్ళపైన ఆన్చాడు. కొంతసేపేదో ఆలోచన అభినయించాడు. తర్వాత కోటయ్యను చూచి, తాంబూలం దక్షిణ గణపతి ముందు ప్రతిష్ఠకి పెట్టాలన్నాడు. "చిత్త" మని కోటయ్య లోపలికి వెళ్ళి వొక వెండిపళ్లెంలో తమలపాకులు పెట్టి, వొకరూపాయ దక్షిణ పెట్టాడు. అప్పుడది తీసుకొని కోటయ్యతో "నీ భార్యను పిలు" అని చెప్పాడు. వెంటనే కోటయ్య వెళ్ళి తనభార్య వెంకమ్మను వెంటబెట్టుకొని వొచ్చాడు. వెంకమ్మ మెల్లగా వొచ్చి కొంచెందూరంలో భైరవమూర్తి కెదురుగుండా నిలువబడింది. అప్పుడు భైరవమూర్తి "యిట్లా వొకసారి రా అమ్మా" అని పిల్చాడు. అప్పుడు వెంకమ్మ మెల్లగా అతనిదగ్గరకు వొచ్చి నిలువబడింది. అప్పుడు భైరవమూర్తి తనమెళ్లో వేసికొన్న రుద్రాక్షమాలను త్రిప్పుతూ వెంకమ్మవొంక రెప్పవాల్చకుండా చూస్తూ, తన పెదివెలుమట్టుకు ఆడిస్తూ ఎవేవో కొన్ని మంత్రాలను చదివాడు. తర్వాత వెంకమ్మను తన సమీపంలో వున్న అరుగుమీద కూర్చోమని చెప్పాడు. అప్పుడు వెంకమ్మ కొంచెం సిగ్గుతో నవ్వుతూ "ఫరవాలేదులెండి. నేను నిలుచునే వుంటాను." అని అంది. దానికి మన భైరవమూర్తి "నిలుచుంటే నాడీ పరీక్షకు వీలులేదు. నువ్వు కూర్చోవాలి" అని చెప్పాడు. అప్పుడు కోటయ్యగూడా "శాస్త్రులుగారు చెప్పుతూంటే కూచో" అని అన్నాడు. అంత వెంకమ్మ ఆ అరుగుమీద కూర్చొంది. ఈసారి కళ్ళు మూసుకొని, రుద్రాక్షమాలను తిప్పుతూ ఏవో మంత్రాలను

చదివాడు. ఆపైన మెల్లగా కళ్ళు విప్పి వెంకమ్మవైపు చూశాడు. తర్వాత కోటయ్యవైపుకు తిరిగి "కోటయ్యా, నువ్వు కొంచెం బయటికి వెళ్ళాలి. వెంకమ్మను కొన్నిప్రశ్న లడగాలి" అని చెప్పాడు. "నిజమే" అనుకొని కోటయ్య అవతలికి వెళ్ళాడు. అప్పుడు తన రొండె నున్న పొడుం బుర్రను తీసి, చిటికెడు పొడుము తీసుకొని బుర్రుమని ముక్కులోపలికి పీల్చాడు. తర్వాత వెంకమ్మను చూసి "ఏదమ్మా, నీ చెయ్యి యిలా తే" అని వెంకమ్మ చెయిని పట్టుకొన్నాడు. అప్పుడు వెంకమ్మ తలకాయ వొంచుకొంది. భైరవమూర్తి ఏమో తాను తీవ్రంగా నాడీపరీక్ష చేస్తున్నట్లుగా ధ్వనిచేస్తూ మెల్లమెల్లగా తనచేతిని వెంకమ్మ మోచేతిని దాటిపోనిచ్చాడు. అప్పుడు వెంకమ్మకు కొంచెం కష్టమైంది. ఏంచేస్తుంది? అతడు పేరెక్కిన ఘనవైద్యుడు. అందువల్ల అలాగే సహించుకొంది. కాని అతనిచేయి తన వక్షస్థలానికి తాకుతూంటే, తన రెండవచేతిని, ఆయనచేతి కడ్డుగా బెట్టింది. అప్పుడు వైద్యుడు "ఫరవాలేదమ్మా, చెయ్యి తియ్యి. వైద్యుడిముందట అలా సిగ్గుపడితే యెలా రోగం పోతుంది" అని నవ్వుతూ అన్నాడు. అప్పుడు విధిలేక తన చెయ్యిని తీసివేసి ఏలగోలాగ వోర్చుకుంది. అలా పావుగంటవరకు నాడీపరీక్ష చేసి పిమ్మట వెంకమ్మ రెండుబుగ్గలపైన వ్రేళ్ళుంచి మోచేతులు మళ్ళీ వక్షఃస్థలాన్ని ఆన్చి, కంటిరెప్పలను విడదీసి వొక అయిదు నిమిషముల కాలం నేత్రపరీక్షను చేశాడు. పరీక్ష ముగించే టప్పటికి వొక అరగంట కాలమైంది. ఈ అరగంట కాలము వెంకమ్మకు ఎంతో కాలంలాగ అనిపించింది. అలా పరీక్షచేసి తర్వాత కోటయ్యను లోపలికి రావచ్చునన్నాడు. కోటయ్య లోపలికివొచ్చాడు. వెంకమ్మను లోపలికి పొమ్మన్నాడు. తర్వాత కోటయ్యతో "కోటయ్యా, నీభార్యకొక గాలివుంది," అని అన్నాడు. అది వినేటప్పటికి కోటయ్యకు గాబరాపుట్టి, గుండెల్లో దడ పుట్టింది. వొణుకుతుంటూ "అయ్యా" శాస్త్రులగారూ మీరివాళ మాయింటికి దేముడిలాగ వొచ్చారు. నే నిదోరోగం అనుకొని ఎంతోడబ్బు ఖర్చుపెట్టి అనేకమందు లిప్పించాను. ఎంతో గొప్పగొప్పవైద్యు లెన్నోచికిత్సలు చేశారు. కాని లాభం లేకపోయింది." అన్నాడు.

ఈమాటలు విని భైరవమూర్తిగారు వొక విషపు నవ్వును నవ్వి "పాపం, నువ్వు వట్టి అమాయకుడవు. వైద్యులకి మంత్రశాస్త్రానికి చాలాదూరం. కాబట్టి గాలికి వైద్యులేమి చేయలేరు. నువ్వు అలా గాభరాపడ నక్కరలేదు. నేనొక మాసం రోజులలోగా నీభార్యకు గాలిని పోగొట్టుతాను. నాసంగతి ఎవళ్ళనడిగినా తెలుస్తుంది. మంత్రశాస్త్రంలో నే నెంత గట్టివాడనో." అని అన్నాడు.

"అయ్యా, అలా సెలవియ్యకండి. మీపేరు వినే నేను మీసన్నిధానానికి వొచ్చాను. కాబట్టి మీ రెలాగైనా నాభార్యను స్వస్థపఱచాలి. మీ మేలు మఱచిపోను. మీకు తగినట్లుగా సంతోష పెట్టి పంపిస్తాను." అన్నాడు కోటయ్య.

"అంతా సరే! కాని నాకు మావూళ్ళో చాలా తొందరపనులున్నాయి. అందువల్ల ఆలోచిస్తున్నాను."

"తమరు మామీద కనికరించాలి. ఈ మాసం రోజులు మీరిక్కడే వుండాలి."

"అలాఅయితే చాలాకష్టమే. నాకీ మాసం రోజులుంటే బోలెడంత నష్టం కలుగుతుంది."

"అయ్యా, మీ కెంత ఖర్చవుతుందో అంతా నేనుభరిస్తాను. దయచేసి మీరిక్కడ నేవుండాలి."

"సరే, కానీ. నువ్వింత బ్రతిమాలుతున్నావు గనుక నేనిక్కడనే వుండాలి." అని చెప్పి భైరవమూర్తిగారు తన చంకనే వున్న పంచాంగాన్ని బయటికితీసి రేపటిదినమే శుభదినం. కాబట్టి రేపే చికిత్సను ప్రారంభిస్తాను. రేపు వొక వేటగదిని

శుభ్రపఱచి యుంచవలయును. ఆగదిలోని కెవ్వరు రాకూడదు. నవధాన్యాలు తీసుకొచ్చి, నవగ్రహాలకి నవసువర్ణ ధానాలుగూడా పెట్టి వుంచాలి. అప్పుడు కొంచెం వుపశాంతి కలుగుతుంది.'' అని చెప్పాడు. ''చిత్తం అలాగే'' అని కోటయ్య వొప్పుకున్నాడు.

మర్నాడు భైరవమూర్తిగారు చెప్పినట్లుగా రాత్రిభోజనానంతరం నవధాన్యాలను తెచ్చి, తొమ్మిది గ్రహాలకు తొమ్మిది పిల్లకాసులను పెట్టి, వాటిని ప్రత్యేకంగా శుభ్రపఱచబడిన గదిలో వుంచాడు. అప్పుడు భైరవమూర్తి మొగాన్న తాటికాయంత కుంకంతో, వొక వెండిపొన్ను కఱ్ఱ పట్టుకొని, రుద్రాక్షమాలను త్రిప్పుకొంటూ ప్రళయ భైరవుడిలాగ ప్రత్యక్షమయాడు. అతనిని గౌరవించి ప్రత్యేకముగా శుభ్రపరచివుంచిన గదిలో గూర్చుండబెట్టి, వెంకమ్మనుగూడా ఆయన యెదురుగుండా కూర్చోబెట్టాడు. అప్పుడు వెంకమ్మశరీరం ధగధగ మెఱిసిపోతోంది. కొంతసేపు వెంకమ్మవంక ఏకదృష్టితో చూచి పిమ్మట భైరవమూర్తిగారేవేవో మంత్రాలు చదివి ముగ్గువేశాడు. తర్వాత ''ఓం హ్రీం హ్రైం'' అంటూ బిగ్గరగా మంత్రాలు ప్రారంభించి తనచేతితో కోటయ్యను బయటికి పొమ్మన్నాడు. కోటయ్య బయటికివొచ్చాడు. భైరవమూర్తి తలుపులు బిడాయించాడు. ఏవేవో వొక అరగంటసేపటిదాకా మంత్రాంగం వినబడింది. తర్వాత రెండుగంటల వఱకు నిశ్శబ్దంగా వుంది. అప్పుడప్పుడు వెంకమ్మ వెకిలినవ్వులుమాత్రం వినబడుతూ వుండేవి

అప్పటికి వారంరోజులు గడిచింది. ఆవూళ్ళో వుండే ప్రతివాళ్ళకు ఆయనపేరు రామస్మరణ అయిపోయింది. ఆయన కనేకమంది సదా వుపచారాలు చేసేవాళ్లు, కాని రామారావుకిమాత్రం ఆయనయందు అనుమానం తట్టింది. ఆయనది వట్టి ఢేషజ మనుకున్నాడు. ఆఖరాఖరికి అతని అనుమానం జాస్తిఅయింది. అతడు యింటర్మీడియటుదాకా బందరు నోబిలుకాలేజీలో చదువుకొని, గాంధీమహాత్ముడు బందరు వచ్చినప్పుడు చదువు మానేశాడు. అప్పటినుంచి యింటివద్దనే వుండి పొలంపనులను చూచుకొంటున్నాడు. అతనంటే ఆవూళ్ళోవాళ్లందఱికి గుఱి. అతడికి పిచ్చినమ్మకాలంటే తలకాయనొప్పి, పైపెచ్చు కోపంకూడాను. అందులో దయ్యాలంటే అతని కేమాత్రం నమ్మకంలేదు. అందువల్ల వొకటిరెండుసార్లు భైరవమూర్తిగారిని కదిలించి ఆయనది వట్టిఢేషజమనుకున్నాడు. ఎట్లాగైనా ఆయనబండారం బయటపెట్టాలనుకొని వొకరోజు కోటయ్యయింటికి వెళ్ళి సంగతంతా తెలుసుకొన్నాడు. కోటయ్యకు అతడంటే ఎక్కువభక్తి నమ్మకాలున్నాయి. ఎందువల్ల అంటే ఆయన గాంధిమహాత్ముడి శిష్యుడైనందువల్ల. అప్పుడు కోటయ్యతో ''కోటయ్యా, నువ్వు వట్టి అమాయకుడవు. కాని నేను చెప్పినట్లు చేస్తానని వొట్టువెయ్యి'' అని వొట్టువేయించుకొని, తాను వొచ్చినసంగతిని చెప్పాడు. కాని మొదట కోటయ్యకు కొంత కోపంవచ్చింది గాని చివరకు రామారావంటే చాలా నమ్మకం అవడంవల్ల వొప్పుకున్నాడు.

మామూలుప్రకారము భైరవమూర్తిగారు గదిలోనికి ప్రవేశించి వెంకమ్మవొంక దృష్టిని నిల్పి తర్వాత ఓం, హ్రీం, హ్రైం, అనే బీజాక్షరాలని చదువుకొంటూ ముగ్గునువేసి పిదప ఏవో కొన్నిమంత్రాలని చదువుతూ వొక రాగిపాత్రలో నీళ్లుపోసి, తన రొండెలోవున్న నొక అద్దపుభరిణెనుతీసి, ఏదో ఆకుపచ్చపొడిని అందులో కలిపి ''ఇదిగో ఈతీర్థోదకం పుచ్చుకో'' అని అన్నాడు. వెంకమ్మ మామూలుగా ఆవుదకాన్ని త్రాగింది, అది త్రాగిన అయిదునిమిషాల్లో మామూలుగా వెకిలినవ్వులు ప్రారంభించింది. అప్పుడు భైరవమూర్తిగారి పత్తిగుడ్లు కొంతివంత మయాయి,

ఆయన దాకనోరు వికటపునవ్వు నవ్వుతోంది. అప్పుడు రొండోనున్న పొడుముబుర్రను తీసి, గట్టిగా రెండుచిటికెలనస్యాన్ని ముక్కులోనికి పీల్చి, తర్వాత వెంకమ్మవొంక చూస్తూ నవ్వడం ప్రారంభించాడు. ఎప్పుడూ అతిసాధువు గావుండే వెంకమ్మగూడా అదే మాశ్చర్యమో గాని అతనితో పాటు నవ్వడం ప్రారంభించింది. అప్పుడు భైరవమూర్తి వెంకమ్మను చూచి "నువ్వక్కడనుంచి లేచి యిట్లారా" అని ఆజ్ఞాపించాడు. వెంటనే మచ్చికయైన పక్కలాగు అతనిని సమీపించింది అప్పుడు తనతొడను చూపిస్తూ "ఇక్కడకూర్చో" అన్నాడు. వెంకమ్మగూడా నవ్వుతూ అతని తొడమీద కూర్చొంది. వెంటనే వుద్రేకంచేత వెంకమ్మని గట్టిగా కౌవులించుకున్నాడు. వెంకమ్మగూడా అతనికంఠం గట్టిగా కౌవులించుకొంది. అప్పుడున్నటులుండి, కెవ్వుమని ఆభైరవమూర్తి నొక పెద్ద భయంకరమైన అఱుపును అఱిచాడు. అగదిలోవుండే భోషాణంచాటునుండి రెండు నల్లనిభూతాలు, లావుపాటి దుడ్డుకర్రలు పట్టుకొని భైరవమూర్తి దగ్గిరకువొచ్చి ఆకర్రల్ని అతనినెత్తిపై కొత్తాయి. పాపం, వెంకమ్మ కిదంతా తెలీదు. దూరంగాపోయి వూరికే నవ్వుతూన్నది. అప్పుడా రెండుభూతాలు "ఓరీ, దుర్మార్గుడా, నీచుడా, నువ్విలా యెందఱికొంపలు తీశావురా, నీభేషజం తోటి? ఓరీ, నీరొండెలోవున్న భరిణలోనుండే పొడియేమిటి? చెప్తావా? లేదా?" అని రెండుకర్రలు భైరవమూర్తి శిరస్సుమీద పెట్టేరు. భైరవమూర్తి ప్రాణభయంతో వొణుకుతూ, "అయ్యా, క్షమించండి. అదివొక వశీకరణప్రక్రియ" అనిచెప్పి, ఆభరిణెను వాళ్ళచేతి కిచ్చి వాళ్ళకాళ్ల మీదపడి భోరునయేడ్చాడు. పాపం భైరవమూర్తి బండారం బయటపడింది.

---


## కలియుగ దర్పణము.

వ్యభిచారిణుల యొక్క కపటనాటకమును అద్దమునందువలె చూపగల చక్కని నాటకము. వ్యభిచారిణుల నమ్మి అవస్థల పాలైనవారల కష్టములు రసవంతముగ చిత్రింపఁబడినవి. పద్యములు వజ్రపుతునకలు. అనేక సమాజములచే ఆడఁబడినది.

వెల ప్రతి 1-కి 100

## మేవాడు పతనము.

రాజపుత్ర చరిత్రకు సంబంధించిన వీరరసప్రధానమగు నాటకము. క్షత్రియ గౌరవము పౌరుషము, బాహాశక్తి యివియన్నియు నిందు బాగుగ విరచింపబడినవి. ఇయ్యది శ్రేష్ఠమగు నాటకము.

వెల 100

## ప్రియదర్శిని.

ప్రేమదంపతుల యొక్క వర్తనము ఇందు చక్కగ కథకుని యొక్క చతురతతో గ్రంథస్థము గావింపబడినది. రసవంతమగుపట్ల చమత్కారము కిది పుట్టిల్లు.

వెల 1-కి 100

## సువర్ణ కేసరీ కృష్ణసేన

సువర్ణకేసరీ కృష్ణసేనల ప్రేమ ఆదర్శమైనది. ప్రేమదంపతులు యెట్టి కష్టములైనను లెక్కసేయరని యీకథవలన తెలియగలదు. యువదంపతుల కాదర్శమగు గ్రంథము.

వెల 100

ఆనందబోధినీ కార్యాలయము,
పోష్టుబాక్సు నెం 176, మద్రాసు.

# 'ఉర్దూ' ప్రాముఖ్యము

శ్రీ విజయ గోపాలరెడ్డిగారు

నిన్న రాత్రి ఒక ఉర్దూనాటకమునకు పోవలసివచ్చినది. నటకులది హైదరాబాదు. నాటకముయొక్క కథ అరబ్బీభాషలో, చాల పురాతనమైనది. చాలఉత్కృష్టమైనది. ఒక బీదవాళ్ల కుర్రోడు, ఒక ధనవంతుని గుంటను ప్రేమించుచుంటాడు. ఎన్ని యుపాయములుగూడ వారికి వివాహము ఘటించలేదు. ఆ 'ఆషుక్' (లవర్) 'ఇష్కపాగల్' (రొమేంటిక్) అయి, కేవలము పిచ్చివాడై, పట్టణము తయు తిరుగుచుండును. ఇచ్చటి అభినయము మన యుగంధర, పఠాన్ వేషములకు సరిపోవును. వాడు ప్రేమ ఉన్మాదమున కంతు వేదాంతి–యగును. దేవుడు గొప్ప, ఒక మహమ్మదు గొప్ప యని ప్రజలలో వాదనజరిగెను అడవిలో తిరుగాడుచుండిన మన 'ఆషుక్' వద్ద ఆసమస్యను పరిష్కరింపుమని కోరగా, తానే 'లైలా' (నాయికి) గొప్ప యని చెప్పినాడట. మరియొకతూరి నాయిక రావచ్చి తన్ను పరిగ్రహింపుమనికోరగా తానే 'లైలా' అయిపోయినాడుగనుక, ఆమెతో యిక అవసరము లేదని చెప్పి పంపివేసెనట. ఆ 'మజ్నూ'కి (నాయకుడు) ప్రేమ వేదాంతముయొక్క ఉన్నతశిఖరముల అధిష్ఠించినవానిగా వారి వాఙ్మయములో పెద్దపేరట.

ఉర్దూభాష, కేవలము పటాలములకై యేర్పరచబడిన భాషయైనను, అరబ్బీ పారసీ భాషల దత్తపుత్రికయనియే చెప్పవచ్చును. దత్తపుత్రిక యగుటచే పుట్టుకలో సంస్కృతముయొక్క రక్తమాంసములలోని అంశములచే తన విగ్రహమును పొందినను, తర్వాత తన ధాత్రుల (ఇన్ ఫ్లుయన్సు) చే మొంగైనది. వారివాణియే యీపెకును అలవడినది. ధాత్రుల హృదయములోనికి చొరవలయునన్న, ఉర్దూ దొరసాని పరిచయపత్రమును పొందవలయును. పెద్దవారి పోకడల తెలిసికొనవలయునన్న యీపె పలుకుల, కటాక్షముల, హస్తాన్యస్తముల గమనించుటచే తెలియగలవు. పారసీ అరబ్బీ భాషలలోని ఉపమలు, ప్రేమ, భక్తి నున్నగు రసముల వర్ణించు విధానము అన్నియు ఉర్దూలోనికి ప్రసరించినవి.

ప్రపంచములో ముఖ్యముగ నాలుగు సంస్కృతులు గలవు. 1. పాశ్చాత్య. 2. యిరానియన్, 3 హైందవ 4 మంగోలియన్.

హైందవ సంస్కృతితో పరిచయమునకై మనము విశేషప్రయత్నము చేయకపోయినను, మనపుట్టకతోనే దాని పరిమళము కొంత మనకు సమకూరింది. మనవాఙ్మయములో గూడ హైందవసంస్కృతియొక్క ప్రతిబింబము కాన్పించుచున్నది. మనమంతా యింగ్లీషును అభ్యసించుటచే, పాశ్చాత్య సంస్కృతియొక్క కవాట

ములు మనకు తెరువబడినవి. రాజమార్గమున పోవుచు, మార్గస్థలములకు వనస్పతుల చలించు ఛాయాసమూహములలో సేదదీర్చుకొనుచున్నాము. శాఖలనుండి ఆలపించు కవికిశోరముల కూజితముల శ్రావ్యత ననుభవించుచున్నాము. ఉద్యానవనముల లోని కుసుమ పరిమళములచే కామోద్రేకులగు భ్రమరప్రేమికుల అనవరత స్తోత్రా గానమును వినుచున్నాము. ఆసంస్కృతి యొక్క అన్ని భాగములలోనికి మనము పోజాలకున్నను, యీరాజమార్గమునుండియైన వాటిని పరికింపగలుగుచున్నాము. దీని సహవాసముచే మన సంస్కృతియు చాల లాభమును పొందినది. ఒక క్రొత్త దృక్పథము ఏర్పడినది. అది విశాలము, ఉన్నతము, సర్వతోముఖము. ఆలాగే, యిరానియన్ సంస్కృతియొక్క హృదయమునుగూడ మనము ప్రవేశింపగలిగితే! పాశ్చాత్య, హైందవ లలనలలో సొంపు, చమత్కారము నీమహమ్మదీయ వనితలో గలదనుటకు సందేహము లేదు. ఇంకొక విషయము. పాశ్చాత్యకన్యయొక్క చిరునవ్వువెన్నెలను పొందుటకు మనము పడినశ్రమలో నాల్గవవంతు ప్రయత్నముతో యీ మహమ్మదీయ అంగన వేడికౌగిళ్లలో మనము పరుండవచ్చును. అనార్కలి (దానిమమొగ్గ)ని బోలు ఆమె వదనముపై దీపించు సౌందర్యరసమును మనము గ్రోలవచ్చును. సులభసాధ్యమగు, యీ అపూర్వసౌందర్య ప్రతిమల, మన అజ్ఞానభావమున యింతవరకు తిరస్కరించుటచే, మనమే కొంతవరకు హతభాగ్యులమైతిమి. మన సౌందర్యవిచక్షణతకే లోటు ఆపాదించెను. మన ద్వారముకడనే వేచియుండు ఉర్దూనైన మనము ప్రేమించి లోబరచుకొనలేకపోతిమే యని వగపు. ఉర్దూ వాఙ్మయమును పూర్ణముగ పఠించిన, ఫారసీ, అరబ్బీ, సారస్వతక్షేత్రముల సస్యవంతములుగ చేయు నిర్మలోదక స్రోతస్వినుల మర్మరారవములనైన మనము వినగలుగుదుము. ఫారసీ, ఉర్దూ సాహిత్యవికసితలతాంతములచూచి ఆనందింపలేకున్నను, వాటి సౌరభములనైన ఆఘ్రాణింపగలము. వాటి ముఖకాంతిని చూచి పారవశ్యమునొందు 'నసీబ్' (భాగ్యము) లేకున్నను, అస్ఫుటమగు ప్రతిబింబమునైన చూడగల్గుదుము. ఫారసీ భారతి వాయించు వీణయొక్క మధురసందేశమును మనము వినలేకున్నను, వాయించుచుండునప్పటి, ఆమె మెడ ఊపులు, వ్రేళ్లసవ్వరి, అరమోడ్పుకన్నులు, తనులతియొక్క సొంపు, హసించు పెదవులలనున చూడగల్గుదుము. కాన ఉర్దూపఠనము చాల అవసరముగ కాన్పించుచున్నది. మొన్నటి డ్రామాను చూచినప్పటినుండి నా అభిలాష అనేకమడులు అధికమైనది. ఉర్దూపరిచయము నా విశ్వభారతి ఆదర్శమునకును, నాజాతీయతకును చాలఅవసరము. మన దేశములో 7 కోట్లమంది మహమ్మదీయులుండినను, మనవీథి, వారివీథి తెంపరాని దారముతో కట్టివేయబడియుండినను, శతాబ్దములుగ మనముతో వారు నిరుగుపొరుగువారలముగ నివసించుచుండినను, వారిమతము, సారస్వత విషయములగూర్చి మనకు తెలియకుండుట శోచనీయము. ఈకొద్దిమాటలతో 'ఉర్దూ ప్రాముఖ్యము' అను యీనాటి ప్రాతఃకాలపు ఉపన్యాసమును విరమించుచున్నాను.

# గీతికలు

***

బాణమొక్కటి విసరివైచితి
పవనమందున ధారుణీస్థలి
కాచట బడియెనొ యెఱుగ నయ్యది
మాయమగుటను చిటికెలో.

మధురగానము నాలపించితి
మందపవనమునందు హాయిగ,
కెందు బాఱెనొ గానఝరు లవి
యేవిధమ్మున తెలియుదున్.

అంత కొంతయు కాల మరిగెను
ఆశుగంబును గాంచినాడను
అవనిజంబున గ్రుచ్చియుంటయు
కాననాంతర సీమలో.

మధురమోహన గీతికావళి
మరల గాంచితి నొక్కయప్పుడు
మామకీన ప్రాణమిత్రుని
మృదులహృదయము లోపలన్.

***

(ఆంగ్లమునుండి అనువాదితము)

శ్రీ వేణువు

# వంగరాష్ట్రము - ఖద్దరు

(కొండిపర్తి పున్నయ్యగారు)

వంగరాష్ట్రము శ్రీరామకృష్ణ పరమహంసయొక్కయు, రాజారామమోహనుని యొక్కయు తపోబలముచే మతసంస్కరణకు నాయకత్వము వహించెను. క్రైస్తవప్రచారకులు, గొప్పపట్టణములయొక్క వీధులందును,పాఠశాలలలోను మతబోధ యను పేరుతో వ్యయపఱచుకాలమునందు, హిందూమత దురాచారములనుగూర్చి చేసిన కాఱుమబ్బులకు తుల్యమైన ఖండనలతో భారతవాతావరణము నిండి భగవంతుని యొక్క యునికినిగూర్చి భారతయువకులు సందేహించుచుండగ,తూర్పుతీరమున వంగరాష్ట్రము యొక్క ఫాలమున రామకృష్ణ ప్రచండభాస్కరు డుదయించి తనహితబోధల మూలమునను, జ్ఞానసందేశము మూలమునను, వివేకానందుని మేఘగర్జననినాదతుల్యములగు వేదాంతోపన్యాసముల మూలమునను సత్యమును (అనగా భగవంతుని) భారత హృదయమున యుదయింపజేసెను.

వంగభూమియందు వివిధభావములు, ఆదర్శములు, సాధనములు గల మేధాశక్తులు విహారము చేయుచున్నవి. ఒక్కొక్కశక్తి ఒక్కొక్కతెగ యువకులను, యువతీమణులను తన శిష్యకోటిగ జేసికొని యున్నది. సత్యాగ్రహావిత్తనముకూడ చిత్తరంజన జాతీయోద్యమ కృషీవలునిచే యువకుల హృదయక్షేత్రమున వెదచల్లబడి అంకురింపబడియున్నది. ఒకప్రక్క రవీంద్రుని శాంతినికేతనము, విశ్వభారతి, ఒకప్రక్క వివేకానందుని వేదాంతమఠములు, ఒకప్రక్క అరవిందుని ధ్యానయోగతపోవనములు పరాజిల్లుచు. ప్రఫుల్లచంద్రునివంటి దరిద్రనారాయణ పూజాధురంధునియొక్క చరఖాలయ నిర్మాణమునకుకూడ భారతమాత అవకాశమిచ్చెను. గంగామతల్లి, సస్యములకు జలమును, రోగులకు ఆరోగ్యమును మాత్రమే గాక జాతీయభావకవులు తమచిత్రమును చిత్రించుటకు వలయు పరికరములనుకూడ ఇవ్వగల లోకైకమాతగాని మురికిజలమును మోసికొనిపోవు కాలువ కాదు. అది తెలిసికొనియే ఋషులు ఆమెను పూజించిరి. మహాత్ముడు 1922 సంవత్సరమున కారాగృహమున ప్రవేశించగనే భారత మేధాసంపన్న నాయకులు, ముఖ్యముగ "దాసుగారు" వస్త్రనిర్మాణమునకు రాట్నము తగునా తగదాయని శంకించిన దుర్దినములు ఏర్పడెను.

అట్టిపరిస్థితులలో తూర్పుబెంగాలునందు గొప్పవరదలచే గ్రామముల పాడిపంటలు పాడగుట తటస్థించెను. దేశభక్తులు ఏమిచేయుటకు తోచక ముకుళితహస్తులై యుండ, ప్రఫుల్లుడు రాట్నమును భుజముపై నిడుకొని అన్నాతురులై జలమయమైన

గ్రామవాసుల క్షుద్బాధను నివారింప నడుముగట్టి వంగరాష్ట్ర వరదల నివారణసంఘము **Bengal Flood Relief Committee** ద్వారా, సతీశబాబును తనతోడు హస్తముగ నుంచుకొని దరిద్రనారాయణుని చరఖాద్వారా ఆరాధింపగల్గెను. వేనకువేలు కుటుంబములు ఇదివరలో ఎఱుగని సతీశునితో పరిచయము గల్పించుకొనిరి. సోధపురమునందు ఆశ్రమమును స్థాపించి ప్రచారకులచే గ్రామములకు ఏకులను, రాట్నపరికరములను పంపి, నూలును వసూలుచేసి క్లిష్టసమయమునందు రాట్నముచే వారి హృదయములు ఆకర్షింపగల్గెను. వీరి సేవాపరాయణత, నిరాడంబర జీవితవిధానము, త్యాగశక్తి, బీదల యందు ప్రేమ, కాకినాడ కాంగ్రెసునందు చూడని ఆంధ్రులు లేరని తలంచెద.

శారీరికముగ వృద్ధత్వము పొందియున్నను అఖండబ్రహ్మచర్యోపాసనచే తన శరీరమును నడివయస్సునం దుంచగల్గెను. పడుచు కుఱ్ఱవానివలె ఛంగుఛంగున ఎగిరెగిరి నడచుచు, తన అంగవస్త్రమును సహితము శిష్యకోటిచే శుభ్రముచేయనీక తానే చేసికొనుచు, నిరంతరము తన స్వశక్తిపై ఆధారపడి స్వయంపాకము చేసికొనుచున్నాడు. ఆదర్శప్రాయమైన ప్రాచీనగురుకులము చేయు బ్రహ్మచారివలె తనశిష్యకోటికి నవయుగ జాతీయహితోపదేశముల జేయుచు బ్రహ్మచర్యోపాసనచే తన ఆర్జనమంతయు వంగభూమి యందు రాట్నతల్లియొక్క వ్యాప్తికి ఖర్చుపెట్టుచుండెను. చిత్తరంజనునికి చరఖాయం దున్న భక్తి సన్నగిలి శాసనసభలం దున్నమోహముచే దృష్టిని మరల్చెను. అట్టి సమయమున వారి చరఖా గ్రామములందలి అన్నాతురుల హృదయముల నెట్లు ఆకర్షించి క్షుద్బాధచే మండు వారికడుపులో గుక్కెడు గంజిపోసి చల్లార్పగలదో చూపుటకు ప్రఫుల్లుడు ఘోరతపస్సుచేసెను. ఆతపఃప్రభావమే ఆంధ్రులను కాకినాడ అఖిలభారత ఖాదీప్రదర్శనమును తెరచుటకు ప్రఫుల్లచంద్రకాంతుని ఆహ్వానింప పురికొల్పెను.

స్వరాజ్యసాధమునకు 1922 సంవత్సరముర బెజవాడ తీర్మానమునందు రాట్న ప్రచారప్రాముఖ్యతచేతను, 1932 సం॥మున కాకినాడయందు అఖిలభారత ఖాదీబోర్డు యొక్క స్థాపనచేతను, ఆంధ్రమాత పునాది వేయించిన కీర్తిని సంపాదించెను. 1922 నుండి వంగభూమియందు ప్రఫుల్లుని చరఖాభక్తికిని, చిత్తరంజనుని శాసనసభాప్రవేశవ్యామోహతకును 1925 సంవత్సరమువఱకు పోరాటము జరుగుచుండెను. 1926 బెల్గాామునందు కాంగ్రెసు సభ్యత్వమునకు నెలకు 200 గజముల దారపు చందా తీర్మానము మహాత్ముని అధ్యక్షతక్రింద ఆమోదింపబడెను. 1927 సంవత్సరమున మహాత్ముడు చిత్తరంజ

నుని హృదయక్షేత్రమున ఖాదీబీజమును నాటి దానిదోహదమునకై వంగరాష్ట్రమున ఖాదీప్రచారము గావించి ధనము వసూలు చేసెను.

సతీశబాబు అప్పటినుండి వంగరాష్ట్రమున ఖాదీ యుద్యమమును సాంఘికసేవా భావముతో ప్రచారము చేయుచుండెనుగాని వ్యాపారదృష్టికి ఎక్కుడు ప్రాముఖ్యత యివ్వలేదు. అందుచే నష్టమంతయు సాంఘికసేవకు వినియోగపడి బీదల క్షుద్బాధ నివారించెనని భారతవర్షము గర్వించెను. సతీశునియొక్కయు, ప్రఫుల్లునియొక్కయు రసాయన శాస్త్రపాండిత్యము ఖద్దరుపై రంగు అద్దకమునకు చక్కగ వినియోగింపబడి దేశీయరంగ్ **Daseeya-Rang** అను గ్రంథరాజముగ పరిణమించెను.

కాని ఘూర్జరమునకు, వంగరాష్ట్రమునకు మహాత్మునియందును రాట్నము నందును గల భక్తియందు చాల వ్యత్యాసము కలదు. వంగభూమి మహాత్ముని ఖాదీ ఆదర్శములయొక్క విశాలహృదయమును సమన్వయము చేసికొనలేకపోయి ఖాదీ వ్యాపారమునందు ధననష్టమునకు పాల్వడెను. ముతకఖద్దరు హెచ్చుధరలతో విరివిగా తయారుచేయించ గల్గిన సామర్థ్యమును మాత్రము సంపాదింపగల్గెను. చిత్తరంజనుని మరణానంతరము, ఏపార్టీవారు ఎట్లునడచినను, సతీశబాబు, ప్రఫుల్లునియొక్కయు మహాత్మునియొక్కయు అడుగు జాడలయందే నడుచుచు ఖాదీకి తనజీవితమును అర్పించి ధన్యము చేసికొనెను. కలకత్తా కాంగ్రెసు సందర్భమున ఏర్పరచిన ప్రదర్శనమునందు మిల్లుగుడ్డనుకూడ ప్రదర్శన ఆవణలోనికి చెన్నపురివారివలెనే తీసికొని వచ్చి ఖద్దరునకు అదివరలో యున్న యున్నతస్థానమును తీసివైచి, యంత్రములనుకూడ రాట్నముపై నిలువబెట్టిరి. అందుచే మహాత్ముడు, సతీశబాబుకూడ కలకత్తా ప్రదర్శనమును సందర్శించక తటస్థభావము వహించియుండిరి. వంగయువకులకు ఇంకను, పాశ్చాత్యానాగరకతలో నూటికి డెబ్బదిఅయిదు మందికి అభిరుచి, ఆంగ్లభాషయందలి వ్యామోహత, యంత్రములయందు విశ్వాసము పూర్తిగ పోలేదు. వంగసోదరీమణులలో నిరాడంబరతాపసిక జీవిమునందు ఆదర్శమును, మనఃశాంతిని, ఉత్కృష్టతను జూచు జ్ఞానదృష్టిని పొందినవారు చాలాతక్కువ యనియే చెప్పవలెను. భోగలాలస, అధికారులప్రాపకమునకు నిరంతరము దాస్యము చేయు నైజము గల విద్యావంతుల హృదయములను జాతీయభావములతోడను, రాట్నసందేశముచే బీదల దీనావస్థను బాపుడను హితబోధలచేతను మహాత్ముడు అప్పుడప్పుడు కాళీఘట్టమును సందర్శించి నప్పుడెల్ల జ్ఞాపకము చేయుచుండెను గాని చలనములేక పోయెను. 1928 సంవత్సరమున బిర్లాగారు

కలకత్తా నగరమున లక్షరూప్యముల మూలధనము గల నొకఖాదీభాండారును మహాత్మునిచే తెరపించి స్థాపనజేసెను. ఇచ్చట యుత్పత్తి తక్కువ. పల్లెలయందే నారయంత్రములు పాటకునియొక్క జీవనోపాధికి శరణ్యములుగ యుండియున్నందున చరఖాయొక్క సేవకు తీరికలేకపోవుటచే రాట్నమునందతడు నిరసనజూపుచున్నాడు. కాని కాలచక్రము తిరిగిన కొలది యంత్రములయొక్కయు, పెట్టుబడి దార్లయొక్కయు నిజస్వభావమును రాట్నముయొక్క సమత్వమును ప్రేమతత్వమును వంగమేధావంతులకు చక్కగ బోధపడుచున్నది. వంగభూమి ఇప్పుడిప్పుడే పాశ్చాత్యతమస్సును వీడి జాగ్రదవస్థలోనికి వచ్చుచున్నది.

---


# కృషీవలుడు

ఇది ప్రతిమాసము 1-వ తేదిని 15-వ తేదిని వెలువడుచుండు పక్షపత్రిక. వ్యవసాయము, సహకారము, గ్రామోద్ధరణము మొదలగు విషయములను గూర్చి చక్కని వ్యాసములను గలిగియుండును. ప్రపంచవార్తలు, దేశవార్తలు, రాష్ట్రీవార్తలు, చిత్తూరుజిల్లా వార్తలు, కర్షక పంచాంగము, చిన్నకథలు, పాటలు, పద్యములు, వ్యవసాయపుసామెతలు, పత్రికాభిప్రాయములు, సమర్థములగు సంపాదకీయములు మొదలగువానితో ముచ్చటలూరు చుండును.

ఆంధ్రదేశమునందన్ని గ్రామముల యందును వ్యాపించియున్నది. తమ తమ పదార్థములను ప్రకటింపగోరు వర్తకులకును కంపెనీలవారికిని మంచి అనుకూలమగు సాధనము. ప్రకటన రేటు లతి సరసములు.

మేనేజరు
'కృషీవలుడు ఆఫీసు'
6. లాయరు చిన్నతంబి మొదలివీధి,
షావుకారుపేట, మదరాసు.

చందా సంవత్సరమునకు
రు. 2—0—0 లు మాత్రమే

# మద్యపానము: విద్యాదానము.

గరిమెళ్ళ సత్యనారాయణగారు

సీ. కల్లు ద్రాగుట మాన్పఁ । గల్గిన నద్దియే
జాతి కెల్లయు నొక్క । చదువ నగును
లక్ష్మి యారీతిఁ బ । లాయన మవకున్న
ద్రవ్యంబు వర్థిల్లు । దారి యగును
అన్నవస్త్రములకై । అది వెచ్చమగుచున్న
ఉద్యోగమును మించి । యొప్పనగును
సహజజ్ఞానం బెల్ల । జాఱిపోకున్నచో
క్రొత్త జ్ఞానము చేరి । మొత్తమగును

తే. గీ. ఇద్దియే ధర్మమగుఁగాని । యిలను పేద
లకును కల్లమ్మి యట్టివా । లచ్చిఁ దెచ్చి
ధనికులకు విద్య నేర్పుటల్ । ధర్మమగునొ ?
ఏడ్వ మేలట్టి విద్యకై । యేడ్చువారు !

ఉ. కల్లును నమ్మి దాన నధి । కంబగు ద్రవ్యము కూర్చి దానిచే
పిల్లల జ్ఞానసీమలను । పెంచగగోరెడి తెల్విహీనతల్
డుల్లునుగాక! దానను ప । టుత్వమొ, విద్యయొ! వట్టిగ్రంథమం
దల్లిన యక్కఱా ల్చదువు । లా? మతిహీనత వేఱయున్నదా?

క. మాపేదసాదలను విడి
పోపొమ్మో మద్యపాన । పుందోపాటీ!
మాపాపల కేవిద్యయు
నీపుణ్యంబగును నేర్ప । నే వద్దుసుమీ'

# కర్ణవ్యాధులు—చికిత్సలు

(డాక్టర్ ఎస్. శేషగిరిరావుగారు, ఎల్.ఐ. యం)

మనదేహనిర్మాణ మతి చిత్రమైనది. పంచేంద్రియముల ద్వారా మనము సర్వమును తెలిసికొనుచున్నాము. శ్రవణేంద్రియ మార్గమున గొప్ప సత్యములు, మధుర సంభాషణలు, తన్మయత్వము గలిగించు మృదుమధుర గానము, ప్రేమ సందేశములు గొంపోబడుచున్నవి. వాటిచే మనము ఆనందము ననుభవించుచున్నాము. ఈయింద్రియముల కెట్టి ఆపదయు రాకుండునట్లు భగవంతుడు వాటిని నిర్మించినాడు. మన మనుసరింపవలసిన కొన్ని నియమములను మాత్రము పాటించిన చాలును. చెవులలో దుమ్ము, క్రిములు చేరకుండుటకై కర్ణమార్గ ద్వారమున సన్నని రోమములు గలవు. దాని వంటి రెండు సన్నని పొరలోని గ్రంధులు పసుపురంగు గల్గిన జిగటవంటి గులిమిని పుట్టించుచున్నవి. ఇది చేదు రుచిగలదగుటచే, యేక్రిమియు చెవిలో చేరదు. ఈగులిమి యెండి తెల్లని పొక్కులై తనంతట వచ్చివేయును. ఈవిధముగ ప్రకృతి చెవిని కాపాడుచున్నది.

ఆరోగ్యవంతులకు కర్ణనాళము శుభ్రముగ నుండును. కాని పలుమారు శుభ్రపరచుచుండినచో కర్ణవ్యాధులు తప్పకవచ్చును. గులిమి తీయుటకై గుడ్డ అంచును తిరిపి చెవులలో మెలిపెట్టుటగాని, సూదులు, పుల్లలతో గులిమితీయుటయు అపాయకరము. ఏలయన యివి కర్ణపుటములకు హానికల్గజేయును. చెవిలో కొంత నూనె వెచ్చగ కాచిపోసినచో గులిమి పలుచబడి బయటకు వచ్చివేయును. సబ్బు నీళ్ళతో చెవులు కడుగుటయు పొరబాటు. చెవులలో చన్నీటినిగాని మరియితర చల్లని ద్రవపదార్థముగాని పోయరాదు. నీటిలో దుమికి యీతగొట్టునపుడు చెవులను నీటిలో ముంచుటయు, చలిగాలిలో చెవులను కాపాడుకొనక సంచరించుటయు, పడిశము పట్టినపుడు అతితీవ్రముగ చీదుటయు, క్లోరోఫారం, లాడనం తడిపిన పత్తిని చెవులలో నుంచుకొనుటయు, చెవిపై కొట్టుటయు, చెవుడు నాపాదించును. గాలిలో సంచరించునపుడు గాలి తగులకుండ నుండుట మంచిది. తట్టమ్మ జ్వరాదులచే చెవులు సరిగ వినబడనిచో కొంత వెచ్చనినూనె చెవులలో పోసి పిమ్మట 105 డిగ్రీలు వేడినీటితో చెవులను కడుగవలెను.

తన ఆరోగ్యమునకు మనుజుడే కారకుడు. కావున యెక్కుడు శ్రద్ధతో దేహము నాతడు కాపాడుకొనవలెను. లేనిచో పెక్కుకర్ణరోగములకు గురికావలసివచ్చును. అట్టి రోగము లుత్పన్నమగుచో వాటిని, నివర్తించుటకై కొన్ని సులభసాధ్యములగు ప్రక్రియల నిట పొందుపఱచుచున్నాను.

ఆవనూనె కర్ణరోగమును హరించును. నూనెలో, సమూల ఉత్తరేణి భస్మము గలిపి చెవిలో బోసిన కర్ణరోగములు నివృత్తించును.

ఉలిమిడిచెట్టు ఆకు రసము చెవిలో బోసిన చెవినొప్పి నయమగును.

ఓమమ్ రసము కొద్దిగ వెచ్చజేసి చెవిలో పోసిన చెముడు, కర్ణశూల నివారించును.

కుక్కవావింటిచెట్టు ఆకుపసరును నూనెలో గలిపి పోసిన చెవిలోనుండి చీము రక్తము స్రవించెడి కురుపులు, దుర్గంధము, నొప్పి, పోటు

మానును. కుప్పింటచెట్టు ఆకుల కషాయ మిచ్చిన చెవినొప్పి నయమగును.

గంజాయిఆకు రసము చెవిలో పోసిన చెవిపోటు, నొప్పి నిమ్మళించును. పురుగులుచచ్చును. చామచెట్టు కాడల రసము చెవిలో బోసిన చెవినొప్పి మానును. రసిచీము కారేది కట్టును.

చాదలాశి కూర (చాతరాసి కూర) ఆకులు ఆముదముతో వెచ్చజేసి చెవివెనుక క్రిందుగ కట్టుగట్టిన చెవినొప్పి నిమ్మళించును.

చిన్న ఆవకూరచెట్టు వేరు చూర్ణము వేపనూనెలో గలిపి చెవిలో బోసిన చెవిలో పుండు నొప్పి మానును.

జెముడు చెట్టు పండుకాడలు వెచ్చజేసి రసము దీసి చెవిలో బోసిన చెవిపోటు నిమ్మళించును.

జాజికాయను నీళ్ళతోనూరి ఆరసముచు పోసిన చెవినొప్పి నివారించును.

పండు జిల్లేడాకులు వెచ్చజేసి రసము దీసి చెవిలోబోసిన చెవినొప్పి, చీముకారుట కట్టును.

తెల్లబొరింక కషాయములో నూనె గలిపి చెవిలో బోసిన కర్ణవ్రణములు, చెముడు నిమ్మళించును.

తెల్లమద్దిచెట్టు లేత ఆకురసము చెవిలో పిండిన చెవినొప్పి హరించును.

దేవదారు తైలము కర్ణశూలల హరించును. నల్లవావిలిపసరు చెవిలో బోసిన చెవినొప్పి నిమ్మళించును.

నీరుల్లిపాయలు వీటి రసముగాని వీటినడుమ ను[illegible]యను ఉడికించి తీసిన రసముగాని చెవిలో పోసిన చెవినొప్పి అణగును. ఇతరకర్ణరోగములు నివృత్తించును.

నువిదడచెట్టు దీనిచూర్ణము ఆముదమున గలిపి చెవిచుట్టు పూసిన చెవిలోని చెడ్డకురుపులు మానును.

పయిడి ప్రత్తిచెట్టు ఆకురసము కర్ణరోగములను పోగొట్టును.

ఒకవంతు పసుపు,20వంతులు పటిక Alum రెండు చూర్ణించి కలిపి చెవిలోకి నొచ్చునటుల యూదిన చాలాకాలమునుండి రసి, చీము కారుట కట్టును.

పొగాకు పిసికి తీసిన నీరు చెవిలో పోసిన చీము కారడము కట్టును.

బ్రాంది Brandy చెవిపోటు నొప్పి గలిగినవారి చెవిలోపోసిన నొప్పి నివృత్తించును.

భుజపత్రిచెట్టు ఆకురసము కర్ణరోగమును జయించును.

మాచికాయ నీళ్ళతో నూరి తీసిన రసమును చెవిలో బోసిన చెవినొప్పి చీముకారడము వీటిని కట్టును.

ముసాంబ్రమును పసుపు లేక మానుపసుపు రసములో గలిపిపోసిన చెవిలోనుండి చిరకాలమునుండి కారెడి రసి, నీరు, చీము కట్టును.

మూర్కొండచెట్టు ఆకుపసరు చెవిలో పిండిన చెవిలో పోటు నిమ్మళించును.

కర్ణశూలకు మేక పంచితము చెవిలో పోసిన నయమగును.

రుద్రజడచెట్టు వేరు, ఆకు పసరు కర్ణరోగములను నివారించును.

వాయింటచెట్టు ఆకును ఉప్పుతో దంచి ఆరసమును చెవిలో పిండిన చెవినొప్పి పోటు నిమ్మళించును.

విషమంగలపుచెట్టు ఆకురసము చెవిలో పోసిన నొప్పి మానును.

వెల్లుల్లి పాయలరసముగాని వెల్లుల్లి పాయలు వేసి కాచిన నూనెగాని చెవిలో బోసిన పురాణ చెముడు, చెవినొప్పి మానును.

సబ్బు(Indian Soap) వేడి నీళ్ళలో గలిపి ఆనీళ్ళతో చెవిలో పిచికారీ(Injection)చేసిన చెవినొప్పి, పుండు, కర్ణవాతము హరించును.

చెవులో గుయ్యను ధ్వనికిని, చెవిలో పుండునకును ఒక చిన్న గుడ్డలో మెయ్యాయి ముక్క యుంచి చుట్టి ఆగుడ్డ చెవిలో నుంచిన అవి నివర్తించును.

నీరు పిప్పలి ఆకుపసరు చెవిలో బోసిన చెముడును పోగొట్టును.

### చెవిలో చీము, పోటు

చెవిలో చీము ఉన్నచో ఒక దూదిపుంజెతో చెవిలోని చీమును తీసివేసి చెవిని ముందుగా శుభ్రపరచవలెను.

1. ఒకవంతు పసుపు, పటిక 2 వంతులు మెత్తగా నూరి చెవిలో వేయవలెను.

2. అర్కపత్ర రసం:—పండు జిల్లేడాకులకు నెయ్యిపట్టించి నిప్పుమీద వెచ్చజేసి రసము తీసి చెవిలో పోయవలెను.

3. హింగ్వాది తైలం:—ఇంగువ, సైంధవలవణం, శొంఠి వీటిగంధమునందు ఆవనూనె కల్పి కాచి వేయవలెను.

చెవిపోటునకు చెవికిపైన విసుక కాపడమివ్వవగును. స్వల్పోష్ణముగ నుండు తైలము పోసిన మంచిది. చీము స్రవించుచుండిన బోరిక్ లోషను తో పిచికారీ జేసి బోరిక్ చూర్ణము కొంచెము లోపలికి మెల్లగ ఊదిన హితము.

చెవిలోపోటు తగ్గుటకుఆరఖు:—టించర్ ఆఫ్ ఒపియం 2 డ్రాములు గ్లిసరైన్ 2 డ్రాములు.

ఈరెంటిని కలిపిన మిశ్రమపు చుక్కలు చెవిలో పోయవలెను.

చెవిలో చీముకారునప్పుడు చికిత్స:—ముందుగా ఒకదూది పుంజెతో చెవిలోని చీము తీసివేసి శుభ్రముచేసి తరువాత చెవిలో యీక్రింది చూర్ణము వేయుచుండుము.

బోరిక్ యాసిడ్ 1 డ్రాము
ఐడోఫారం ½ డ్రాము

కలిపి సీసాలో భద్రపరచుకొని చెవిలో కొంచెము వేయుచుండవలెను.

### కర్ణరోగమునకు పథ్యములు

మంచిపాత బియ్యము, గోధుమలు, పెసలు, యవలు, నెయ్యి, పొట్లకాయ, మునగకాయ, వంకాయ, చెంచలికూర, కాకరకాయ, ఆవుమజ్జిగ.

### అపథ్యములు

శిరోస్నానము, చద్దిఅన్నము, గాలిలో సంచారము, మంచు, వెన్నెల వీటిలో నుండుట, తిరుగుట, బిగ్గరగ మాటలాడుట, పుల్లతో పండ్లుతోముట.

# మా మధుమాసం సంగతి

ఫ్రెంచికథకుడు గై. డి. మొపాసా - కథానుసరణము.

(మరుపూరు కోదండరామ రెడ్డిగారు)

"మా మధుమాసం సంగతి నీతో చెప్పమంటావా? ఎట్లా చెప్పేది? నీవు చాలా చెడ్డదానివిలే-సిగ్గుచేత నాతో రవ్వంతగూడా చెప్పకపోయినావు. నాతోడు, సూచనగూడ బయటకు రానీలేదుగా! చూడు, నీ పెండ్లయి పద్దెనిమిది నెల్లు అయిందికదా నా ఆ పతివ్రతులారాలివలె నాకు ఏమి దాగని దానివలెనే నటిస్తావే; అట్లయ్యగూడా యీ విషయాన్ని గూర్చి మంచిబుద్ధితో నన్ను హెచ్చరించియుండకూడదా? నీవేగాని స్వల్పంగా, అత్యంత స్వల్పంగా - సూచించిఉంటే - నామనస్సులో అనుమానలేశం ప్రవేశించేటట్లు యీ పెళ్ళివిద్య-వలో బడకుండా ఉండేదాన్ని-అబ్బా! అదంటే ఇంకా నాకు సిగ్గుపులకలే. నా భర్త నా మరణపర్యంతమూ అపహాస్యంతో చూస్తూనే వుంటారు - దీనికంతా నిన్నే దూషించాలి.

నా స్థితికి నేనే తెచ్చుకొన్న అపహాస్యం భీతావహంగా పెరిగింది. ఎప్పటికీ మరువ సాధ్యంగాని యీ తప్పును నీ ప్రమాదంవల్ల - చెడ్డపిల్లా, నీ ప్రమాదంవల్ల నేచేసినా... ఓం నాకే గాని తెలిసి ఉంటేనా!

సరే, ప్రాసేకొలది ధైర్యాన్ని బొందుతున్నా - కథంతా నీకు చెప్పగలననుకొంటూ. అయితే, అంతగా నవ్వనని ఒట్టువేసి చెప్పు!

ఇది ప్రహసనం అనుకొంటావుగామాల, కాదు, ఇది నాటకం.

నా పెండ్లి నీకు జ్ఞాపకంవున్నది కదూ. మధుమాసాన్ని గడిపేదానికి అప్పుడే నేను బయలుదేరవలసింది. వాళ్లీ వీళ్ల మాదిరి మాఅమ్మే "నీభర్త నిన్ను చేతులతో గుచ్చి...ఇంకా..." అనే గాని చెప్పిఉంటేనా "అంతా తెలుసునులే నాకుగూడా...చాలులే..." అని నిజంగా నేను చెప్పిఉందును.

ఇంతకూ నాకేమీ తెలీనాదు; పాపం! స్వల్పానికే భీతిగొని, అమ్మకు యీ సూక్ష్మవిషయాన్ని గూర్చి ప్రస్తావించ నే గొంతెచాలింది కాదు.

సరి, సాయంత్రం ఐదుగంటలకు ఫలహారాలు కాగానే బండితయారుగా వున్నదన్నారు. అతిథులంతా వెళ్ళిపోయినారు. నేను సిద్ధమైనా. మా పెట్టెను మిద్దెమీదనుండి తీసుకొనివచ్చేటప్పుడు మెట్లలో గోడకు కొట్టుకొన్నశబ్దం, వాటిని మెట్లగుండా యీడ్చితే వచ్చిన గగుర్పొడిపించే గర్రుమనే శబ్దం, శుభసమయంలో ఏడ్చినట్లు కనుపించదలచుకోక బిగబట్టుకొని ముక్కుతో మాట్లాడుతున్న నాయన కంఠస్వరం ఇంకా నాకు జ్ఞాపకం వున్నది. ఆయన నన్ను కౌగలించుకొని ఏమో జరుగబోయేటట్లు "ధైర్యంగాఉండు" అన్నాడు. ఇక అమ్మ కన్నీళ్లు ఊటఅయింది. నా భర్త వారికష్టతరమైన ఆమంత్రణాలను తప్పించుకొను తొందరచేస్తున్నాడు; హృదయంలో ఆనందం తొణుకుతున్నా నాకండ్లు అశ్రువులను గ్రక్కుతున్నవి. దాన్ని చెప్పలేనుగాని, అందులో లేశంగూడ కల్ల లేదు. అకస్మాత్తుగా గుడ్డచెరగు ఏదో లాగినట్లున్నది. అది బిజో. ప్రొద్దుటినుంచి దానిసంగతే మరచిపోయినాము. పాపం యీ

జంతువుగూడా నాకు తనవిధాన వీడ్కోలును చెప్పుతున్నది. అది హృదయానికి తాకింది. నా కుక్కను ముద్దుబెట్టుకోవాలని ఆరణ్యకోద్రేకం రేగింది. పెరుక్కొని పైకెత్తుకొని నీకు తెలుసుగా అది నాముష్టి అంతఅని-దాన్ని ముద్దులలో ముంచివేశాను. జంతువులను బుజ్జగించడం అంటే నాకు మహాగారవం. అది కోమలానందాన్నియిస్తుంది. ఒకవిధమైన ఉద్రేకం. అది స్వర్గలోక సంబంధి.

ఇక బిజో వెర్రిది అయింది: సంతోషంలో వుండేమాదిరి నామూతి నాకింది, గోకింది, కాలెత్తి పులిమాదిరి కొట్టింది. చటాలున నాము క్కను తన ఎలుకపండ్లతో పట్టుకొన్నది. గాట్లు పడ్డట్లు స్ఫురించింది. చిన్నంగా అరచి కుక్కను తీసి క్రిందబెట్టినాను. చెళ్లాటంలో నిజంగా నన్ను కరచింది. నెత్తురు కారుతున్నది. అందరూ దిగ్భ్రమతో ఖిన్నులైనారు. నీళ్లు, బ్యాండేజి-అదీ ఇదీ తెచ్చినారు. నాభర్తే స్వయంగా యీ పని చూడాలనుకొన్నాడు ఎట్లైతేనేమి గాయం ప్రమాదమైందికాదు. సూదికొట్లమాదిరి రెండు చిన్నరంధ్రాలు. ఐదునిమిషాలలో నెత్తురు నిలిచిపోయింది. ప్రయాణమై పోయినాము.

నార్మండీలో ఆరువారాలు ప్రయాణాలు చేయాలనుకొన్నాము.

డీప్ సాయంత్రానికి చేరినాము. నేను సాయంత్రం అని అంటే నాకు నిశీథం అన్నమాట.

సముద్రమంటే నాకెంతయిష్టమో నీకు తెలుసుగా. దాన్ని చూడందే నిద్రపోకూడదని హెన్రీతో చెప్పినా. ఆయన ఆశ్చర్యచకితుడైనట్లు కాన్పించినాడు, నవ్వినా—

"నిద్ర వస్తున్నదా" అని అడిగినా.

ఆయన అన్నాడు:

"లేదు-ప్రియా, కానీ, నీతో ఒంటరిగా వుండాలని నేను ఆతురపడేది నీకు నిజంగా అర్థమైంది."

అది నాకు ఆశ్చర్యమైంది.

"నాతో ఏకాకిగానా? అయితే ప్యారిస్‌నుండి యిక్కడకు వచ్చిందాకా బండిలో ఇద్దరము ఒంటరిగానే కదా ఉన్నాము."

చిరునవ్వు నవ్వినాడు:

"అవును... అయితే... బండిలో, మనగదిలో ఒంటరిగా ఉన్నట్లు వుండదు."

నేను లొంగదలచుకోలేదు.

"సరే - సముద్రతీరాన ఒంటరిగాఉంటాముగా - అదిగో అదీ దగ్గర నే!"

ఇది నిజంగా ఆయనకు తృప్తిని గూర్చలేదు. అయినా—

"సరే - నీవు కోరుతున్నావు కాబట్టి మంచిదేలే" అన్నాడు.

ఓ! అది ఆనందప్రదమైన బలేరాత్రి. అది అన్నిరాత్రులవలె నేయోచనలకుచిక్కక-స్ఫురించే విశాల అస్ఫుటాభిప్రాయాలతోయోజనాపథాన్ని నింపేది. ఒకరికి చేతులు చాచి రెక్కలువిప్పి అనంత ఆకాశాన్ని ఆలింగనం చేయాలనే కౌతుకము బుట్టించేది-నాకు తెలియదులే. కాని, విచిత్ర నిగూఢసమస్యలను తెలుసుకొనే ప్రదేశ ఫుఅంచున నిలువబడియుండినట్లు అప్పుడు ఆరాత్రి స్ఫురింపజేస్తున్నది.

వీచేగాలిలో స్వప్నమున్నది. హృదయాన్ని భేదించే ప్రేమోద్రేకపుగాథ, యీ ప్రపంచము నకు జెందని అలౌకికానందము, నక్షత్రాలలో చంద్రుడిలో పారికాడే వెండినీళ్లలో పుట్టిన-దేవాంశమైన ఒకవిధమగుమత్తు, దానిలో ఉన్నవి. జీవితానికి ఉత్తమక్షణాలులేవు. అవి సౌందర్యర

సములో మునిగి, సూక్ష్మతరాపరూపములై, జీవితము భిన్నత్వము నొందినదో అన్నట్లు చేయుచున్నవి; ఏమికాగలదో - ఏమిఅగునో అను వాటి సాక్షాత్కారములే అవి.

అయితే ఏం! నాభర్తకు పోవాలనే అశాంతితో విసుగెత్తినట్లు గోచరిస్తున్నది—

"చలివేస్తున్నదా" అని అడిగినా "లేదు... అయితే అక్కడతేలే ఆచిన్నపడవను చూడు: నీళ్ల మీద నిద్రపోతున్నట్లున్నది. ఇంతకంటె ఆనందమయప్రదేశాన్ని మనము చూడలేము - కదూ? తూర్పురేఖలు మైలవిడిచేదాకా నేను సంతోషంగా ఇక్కడవుండిపోతా. చెప్పు; వేగువరకు ఇక్కడే మనంఉండడం నీకు ఇష్టములేదా?"

ఆయనను నేను ఎగతాళిచేస్తున్నాననుకొన్నాడు. పట్టి బలవంతాన హోటలుకు ఈడ్చుకొని పోయినాడు. నాకేగాన తెలిసివుంటేనా! .. అబ్బా! దుర్మార్గుడు!

మేము ఒంటరిగా ఉండినప్పుడు నన్ను లజ్జ క్రమ్మింది. నిజంచెపుతా విను! కారణం తెలియకుండానే అసహ్యంవేసింది. చివరకుఆయనను ముందరింట్లోకి పంపివేసి మంచంమీద చలికంబళ్ళలో దూరినాను. ఓః, నీతో ఎట్లా చెప్పేది? కానీ సంగతిది: నా కేవల అనాయకత్వాన్ని ఆయన లజ్జాతిరేకంగా భావించి వుండాలి. నిరాడంబరాలిశయాన్ని నైతిక దారిద్ర్యతగా, మెరుగు తెరుగని నావిశ్వాసస్వాతంత్ర్యాలను కామపరతంత్ర వాంఛిత చెయిదములుగా ఎన్నుకొని ఉండాల ఆయన. ఇంకా సంశయరహితము. అణుమాత్ర మేని దానికి అసంసిద్ధము. ఆయన మానసానికి అట్టి ఆచ్ఛాదిత రహస్యాలను సుబోధ్యమయేటట్లు, అనుసరణీయమయ్యేటట్లుచేసేదానికి తగినసూక్ష్మ విచక్షణ, దయానుకంపాలను పొందను ఆయన ఎట్టిశ్రమనుగాని కలిగించుకోదులే, ఇది గమనించాలనా లేదా నీవే చెప్పు.

మరీ, ఉన్నట్లుండే, ఆయనకు మతి పోయిందనుకొన్నాను.నన్ను భయముపైకొన్నది—నన్ను చంపదలచుకొన్నావా అని అడిగినాను. భయవిహ్వలు లైనప్పుడు కారణకార్యాలను చూడరు. ఎన్నటికీ ఆలోచించరు కాని, పిచ్చెత్తిమాత్రం పోతారు. ఒక్కక్షణంలో దారుణభయంకరాంశాలను భావించినా: పత్రికలలోని వార్తాంశాలను, రహస్య నేరములను, దుర్మార్గులను పెండ్లాడిన బాలికలనుగూర్చి అతివ్యాప్తినొందినకథలను అన్నిటినీ తలపోసినా - ఈ మనిషిని నాకు తెలుసునా? భయంతో మతిపోయి పెనగులాడినా. ఆయనను వెనకకునెట్టేసి ఆయనవి గుప్పెడు తలవెంట్రుకలుగూడా పెరికినా.ఒక్కపక్కమీసాన్నిలాగినా. దీనితో నన్నువదలివేసినాడు. మంచంబయటకు దూకి రక్షించమని అరిచినా. తలుపుదగ్గరకు పరుగెత్తినా. గొళ్ళెము తీసి బయటకు హెచ్చుతక్కువ నగ్నావయవములతో సోపానపంక్తి క్రిందికి పరుగెత్తినా.

మిగత తలుపులన్నీ తెరుచుకొన్నవి. పురుషులు శానహస్తులతో చేదీపము లెత్తుకొని బయటకు వచ్చినారు. వారిలో ఒకరికాగితంలో బడి నన్ను రక్షింపమని వేడుకొన్నాను. ఆయన నాభర్తపైకి నన్ను నెట్టేసినాడు.

దీనితరువాత ఏంజరిగిందీ నాకు తెలియదు. లకువేసి ఆరు గలభాచేసినారు; తరువాత నవ్వినారు; అట్లాంటి నవ్వు నేనెప్పుడూ వినలేదు-ఇంటిప్రతి హాలలో నవ్వు ప్రతిధ్వనించి పోయింది. వసారాలలో, పై అంతస్తుపడకగదులలో పెద్ద పెద్ద నవ్వుకేకలను విన్నాను. పనివాళ్ళగదులలో అంట్లుతోమేవాళ్ళు నవ్వుతున్నారు. సామానులు అందిచ్చేవాడు హాలులో క్రింద పడి నవ్వుతో గిజగిజ తన్నుకొంటున్నాడు.

అబ్బా, ఇదంతా ఒక హోటల్లో అని భావించుకో!

అంతా అయిపోయినతర్వాత మరల నేను నాభర్త ఒంటరులమైనాం. ఒకచిన్న పరిశోధననుగూర్చి విశదముచేసేమాదిరి ఆయన క్లుప్తంగా ఏదో సమాధానం చెప్పినాడు. ఏవిధంగా జూచినా ఆయనకు తృప్తి కలుగలేదు. కాంతివేదలైన దీక్షితులు నభోమండలానికి ప్రాకేవరకు ఏడ్చినా. హోటల్ తలుపు తీయగానే మేము బయటకు బోయినాము.

అంతా దీనితో ముగియలేదు.

మరుసటిదినం ఫూర్ వెల్లి చేరినాము. ఇంతకూ ఇది సముద్రతీరపట్టణశ్రేణి ప్రారంభము. సాథర్ స్వల్పశ్రద్ధలతోను, దయానుకంపాలతోను నన్ను క్రిందు జేసివేశాడు. మొదటిబాధ తరువాత ఆయన చాల సంతోషాన్ని పొందినట్లు కొన్పిస్తున్నాడు. గతదివసపు సంఘటనము వలన సిగ్గుచెంది ఖిన్ననై యున్న నేను ఇతరులవలె నే అను రంజకముగాను సాధువుగాను మారిపోయినా కానీ, తరుణబాలికలకు తెలియకుండా అతి జాగరూకతతో దాచిపెట్టబడిన యీ ఘోర రహస్యాన్ని తెలిసికొన్న తరువాత హెన్రీ సంపూర్ణముగా నాలో ఉద్రేకపరచినభీతి, విసుగు, విద్వేషాలను నీవు వూహించలేవు. నాకు నిస్పృహ తోచింది. సర్వంకషమైన విసుగుతో ఆరోగ్యులైన తలిదండ్రుల దగ్గరకు వెళ్ళాలనే కుతూహలంతో జర్జరిత హృదయనై పెరిగిన విసుగుతో సగము నపేక్షించినా.

మరుసటిదినం ఎ(క్రె)టూ చేరినాము. యాత్రికులందరూ ఔత్సుక్యతంద్రలతో వుత్సాహ పడిపోతున్నారు: ఒకయువతి ఒక చిన్నకుక్క రవడంవల్ల ఆవిషంతో అప్పుడే చనిపోయింది. హోటల్లో వారు మాట్లాడుకొనేటప్పుడు యీసంగతి వినగానే ఒకభీషణ ప్రకంపము నావెన్నెముక గగుర్పొడిచేస్తూ ప్రాకింది. చటాలున నామొక్క నొప్పి పుట్టుచున్నట్లు స్ఫురించింది. ఒక శీఘ్రోద్రేకము నాసర్వాంగములలో వ్యాపించింది.

ఆరాత్రి నేను నిద్రపోలేదు. సాథర్ సంగతి పూర్ణంగా మరచిపోయినా. నేనుగూడా పిచ్చికుక్క విషంవల్ల చచ్చిపోతున్నానేమో. మరుదినం హోటల్ వాడిని వివరాలడిగినా. భయంకరమైన కఠోరగాథను చెప్పినాడు. దినమంతా కొండల శిఖరాలమీద తిరుగాడుతూ గడిపినా. ఏమీ మాట్లాడలేదు, యోచిస్తూ వుండినా. పిచ్చికుక్క! అబ్బా, ఎంతదారుణ మరణం!

హెన్రీ అడిగినాడు:

"సంగతేమి? విచారంగా ఉన్నావే" అని.

"ఏమీలేదు-అబ్బే! ఏమీలేదు" అన్నాను.

పరధ్యాన్నంలో సముద్రాన్ని తేరిపార జూచినా కానీ, ఇంతకూ దాన్ని చూడడమే లేదు. చుట్టూ వ్యాపించియుండిన పొలాలను భీతనేత్రాలతో పాలించినా కానీ, దేనిని చూస్తుంటేది చెప్పలేక పోయినా. నన్ను వేధించే యోజనను ఏం జరిగినా చెప్పిఉంటను. నాకు నొప్పులు కలిగినవి. ముక్కుమీదంతా యథార్థపుబాధలు. మరలిపోవా అని పట్టుబట్టినా.

హోటలు చేరీచేరకమునుపే గదిలో దూరి తలుపు బిగించి గాయాన్ని పరిశీలింప మొదలిడినా. కంటికి ఏమీ యిప్పుడు కన్పించలేదు. ఆ విషయంలో అనుమానం ఏమీలేదుగాని, అది నన్ను బాధిస్తున్నది.

మా అమ్మకు ఒకజాబు వెంటనే వ్రాసినా. అది చాలా చిన్నది-దాన్ని చూచి ఆమె వింతపడియుంటుంది. ఆ పద్ధానమైన ఒక ప్రశ్నకు తక్షణం ప్రత్యుత్తరం పంపాలని ప్రార్థించినా. సంతకము జేసి "కిందటేటు ఏప్రిల్ నెలలో ముఖ్యంగా బిజో సంగతి తెలిపేదానికి మరచినావు" అని చేర్చినా.

మరుసటిదినం ఏదిగాని తినలేకపోయినాను. కాని, డాక్టరు దగ్గరకు పోను తిరస్కరించినా. దినమంతా సముద్రపు టొడ్డున కూర్చుండిస్నానకేళుల జూస్తూగడిపినా వాళ్ళు వచ్చి చేరినారు-కొందరు లావాటివాళ్ళు, కొందరు సన్నగా వుంటూ-అందరూ ఆ భీతావహమైన గుడ్డలలో హాస్యకరులుగా వున్నారు; కానీ నవ్వేదానికి ధైర్యం చాలిందిగాదు. నేను యోచించుచుంటినా: "వాళ్ళు సుఖంగా వున్నారు, వాళ్లను కరువలేదు. నిజంగా వాళ్ళు బ్రతికిఉంటారు. భయపడవల్సింది వాళ్ళకేమీలేదు వారికి ప్రీతైనవిధాన సంతోషాన్ని కూర్చుకోగలరు, ఎంత ప్రశాంతంగా వున్నారు వాళ్ళు!" అనివూరికే చేతితో ముక్కు తడుముకొంటూ వుండినా. అది వాచిపోతున్నది? హోటలుకు రాగానే గదిలోకి పరుగుత్తి మరల అద్దంలో చూచుకొను వెళ్ళినా. ఓ! వివర్ణనయ్యేయుంటే నిలుచున్నచోటనే చనిపోయి వుందును.

ఆ సాయంకాలము హఠాత్తుగా సాథర్ పై నిస్పృహలో బుట్టిన ప్రేమవంటి భావాన్నిపొందినా. ఆయనచాలదయగానున్నట్లు తోచింది. ఆయనకొరగి టిలోనికి ఒరిగిపోయినా. ఈఘోరరహ

స్వాన్ని ఆయనతో చెప్పాలని కొననాలుకకు యిరవై మాట్లు వచ్చింది. కానీ అణచిపెట్టకొన్నాను.

ఈనా ఆత్మోపేక్ష: కేవలమూ డస్సిపోయిన ఈనాన్నగారి తాపేచ్ఛలవల్ల ఆయన అత్యంత హైన్యావకాశాలను కల్పించుకొన్నారు ఆ కన్ను నిరోధించేదానికి శక్తిలేదు. ఇచ్ఛగూడా వుండలేదు లే—దేనినైనా సహించి, దేనినైనా అనుభవించి ఏబాధకైనా ఓర్చి ఉండేదాన్ని రెండోదినం మాతల్లి జాబువచ్చింది. నాప్రశ్నలకు జవాబిచ్చింది గాని, బిజో మాటే ఎత్తలేదు. "అది చచ్చిపోయింది, ఆసంగతి నాతో చెప్పకుండా దాస్తున్నారు" అని వెంటనే అనుకొన్నా. తరువాత కౌంటి గ్రామ్‌కచ్చేరికి పరుగెత్తి తంతియివ్వాలనుకొన్నా. ఒకతలంపు నన్ను ఆపింది: "నిజంగా అది చచ్చేవుంటే నాకు తెలుపరు". కాబట్టి మరింకా [illegible] క్రూరయాతనకు స్వాధీనం అయినా. మరల ఒక జాబువ్రాసినా. విసుగెత్తిపోతున్నది. కాబట్టి ఏలా నా పుట్టించేదానికి కుక్కను వెంటనే పంపమన్నా.

మధ్యాహ్నం నాకు మూర్ఛవికంపం కలిగింది సగం క్రింద చింకించకుండా ఒక నిండినలోటాను పైకిగూడ ఎత్తలేకపోయినా. నా మానసము విచారణీయస్థితియందున్నది. ప్రదోషసమయానికి నాభర్తదగ్గరనుండి తప్పించుకొని చర్చికి పరుగెత్తిపోయినా. చాలాసేపు ప్రార్థించినా.

గృహోన్ముఖనై తిరిగి వచ్చేటప్పుడు ముక్కుమీద క్రొత్తనొప్పులు ప్రారంభమైనట్లున్నది. దీపాలు వెలిగించియుండిన ఒకమందులంగడికిపోయినా. నా స్నేహితుని ఒకనిని కుక్క కరిచిందని అంగడివానిసలహా అడిగినా. కాని, అతడు చెప్పి చెప్పకముందే అంతా మరచిపోయినా - నామనస్సు చీకాకుతో అంతకష్టపడియుండినన్నమాట. 'విరేచనాలకు తీసుకోవడం సామాన్యమైంది' అనే ఒక్కవిషయంమాత్రం జ్ఞాపకంఉండింది. నాస్నేహితుని కివ్వాలనే మిషతో చాలసీసాల్ని కొన్నా-వాటిసంగతి దేవుడికే తెలుసు.

దారిలో కనబడ్డకుక్కలు మామనస్సును భయవిహ్వలం జేసినవి. కాలికి బుద్ధిచెప్పి పరుగెత్తిపోవాలని మహాచెడ్డ బుద్ధిపుట్టింది. చాలమాట్లువాటినిగూడా కరచివేయాలని ఒకవుద్రేకం కలగడం నాకు స్ఫురించింది.

నాపాలిటికి అది క్రూర భీతావహ విశ్రాంతిశూన్య నిశి. నాభర్త దానివల్ల లాభం పొందినాడు. ప్రొద్దున మొట్టమొదట మాఅమ్మదగ్గరనుంచి ప్రత్యుత్తరం వచ్చింది. బిజో బాగున్నది అన్నది. దాన్ని ఒక్కడాన్నే రైలులో పంపడం ప్రమాదమైన సంగతి. అందుచేత దాన్ని నాకు పంపలేదు.

అది చచ్చిపోయింది!

మరల నిద్రపోలేకపోయినా. హైనీమాత్రం గురకలుపెట్టినాడు. రాత్రి చాలాసార్లు మేల్కొన్నాడు. నేనలసిపోయినా.

[illegible] స్నానంచేసినా. గడ్డకట్టించే చలిగావుండటంచేత నీళ్లలోనికి పోగానే స్మృతికంలేకుండా పడిపోయినా. అచలపలగన్నలచే [illegible] నన్ను ఇంకా కలవరపెట్టివేసింది. ప్రయాణంతంగా నా కాళ్లు అదురుతో కంపించిపోయినవి. అయితే ఎక్కువ నొప్పంతా నాకు మూర్ఛవే.

సాయంకాలమైన ఒక మెడికల్ ఇన్‌స్పెక్టరును ఎవరో తీసుకరావటం సంభవించింది. చాలా [illegible] మెల్లగా నాకథలోనికి దించినా. [illegible] క్రిందనన్ను నాచిన్నకుక్క కరచింది వాచినట్లైతే ఏమిచెయ్యాల అని అడిగినా. అతడు నవ్వను ప్రారంభించాడు, మరీ అన్నాడు:

"నీవిషయంలో నా, అమ్మా, నాకొక్కటే విధానం తోస్తున్నది, దాన్ని ఆపరేటు చేయవల్సిందే అని"

అదేదీ నాకు బోధపడనందున ఇంకా ఇట్లా అన్నాడు:

"అది మీభర్త చేయవలసిన పని"

ఆయన దగ్గరనుండి వచ్చేటప్పుడు మునుపటికంటె ముందుకు సాగనూలేదు ఎక్కువ పరిజ్ఞానాన్ని పొందనూ లేదు.

ఆసాయంకాలం హెన్రీ చాలఆనందమయంగా అత్యంత ఉల్లాసంగా కాన్పించినాడు. అప్పుడు ఒక క్యాసినోకు పోయినాము. కాని ఆట పూర్తి అయిందాకా ఉండక ఇంటికిపోదుమని ఆతురతపడ్డాడు. ఇక నాకు దేనియందును గాని ప్రీతి కుదురలేదు: ఆయనకోర్కెను అంగీకరించినా.

అయితే నాకు పడక కుదిరిందిగాదు. అంగకాలన్నీ దస్సి శక్తిఉడిగి మునిమోపుకు వచ్చిఉన్నవి. ఒక్క భయవిహ్వల ఆక్రందనము చేసినా. నన్ను గట్టిగా అదిమిపట్టుకొనివుండిన నాభర్తను వెనుకకు నెట్టివేస్తూ మంచమునుండి బయటకు దూకి తలుపు దగ్గర బోర్లపడినా. అది ఉన్మాదం—భయంకరమైన ఉన్మాదం. పనికిమాలి పోయినా.

హెన్రీ బెట్టిదమైన మనోవ్యత్యాసం బొంది నన్ను లేవదీసి పట్టుకొని సంగతేమోచెప్పుమని బ్రతిమాలినాడు. అయితే నేను మాట్లాడలేదు. ఆశలన్నిటిని త్యజించుకొనివున్నా. మరణాన్ని నిరీక్షించున్నా. కొన్నిగంటలవిశ్రాంతి అనంతరము మరియొక్క మూర్ఛ తగులుతుందని బాగా తెలిసికొన్నా, తరువాత ఇంకొకటి, చివరదానివరకు- అది చాలాదారుణంగా ఉంటుంది.

నన్నుమరలా మంచంమీదకు ఆయన్ను ఎత్తుకొనిపోనిచ్చినా. వేకువసమయానికి కోపాన్ని రగగొట్టే నాభర్తయొక్క అంతరాయము లేని పైశాచికచేష్టలు మరియొక మూర్ఛావహాన్ని దెచ్చినవి. ఇది మొదటిదానికంటే చాలసేపు వుండింది. చీల్చి, కొరికి, అరవాలని ఒక ఆరణ్యకోద్వేగం ప్రభవించింది. అది చాలా ఘోరంఅయిందేకాని, నేఅను కొన్నంత అరుచికరంగా లేదు.

ఉదయం ఎనిమిదిగంటలప్రొద్దెక్కేవరకు నాలుగు రాత్రులకు మొదటితడవ నిద్రపోయినా.

పదకొండుగంటలకు ఎవరిదో ఒక ప్రియతమ కంఠధ్వని నన్ను మేల్కొలిపింది: అమ్మీ! నాజాబు ఆమెను కలవరపరిచింది. నన్ను చూడాలని మహావేగంతో వచ్చింది. చేతిలో ఒక పెద్దబుట్ట వ్రేలాడుతుంది. ఉన్నట్టుండి దానినుండి మొరుగులు వినిపించినవి. కేవలంతారుమారై పోయి, ఆశోద్వేగంతో దేహం మరచి దాన్ని పెరుక్కొన్నా. దాన్ని తెరచినా, బిజో పడకమీదికి ఎగిరింది. అది నన్నుచూచి, సంతోషంతో పిచ్చెత్తి చెర్లాటాలతో దిండుమీదంతా దొర్లింది.

సరే, అమ్మాయీ, నమ్ము నమ్మకపో... అంతా నాకు మరుసటిదినం మాత్రమే అర్థమైంది.

మన వ్యూహాలే మనలను ఎట్లావంచిస్తాయి! నాయోచనా సరణిని గురించి భావిస్తే! చెప్పు, అది చాలా బుద్ధిహీనతకదూ? నేనెప్పుడుగాని, తెలిసిందా,...... తెలియలేదా, ఆనాలుగురోజులూ నేను పడ్డ యాతన ఎవరితోను చెప్పలేను. నాభర్త తెలుసుకొన్నాడనుకొందాం. డూప్‌లో జరిగినదానికే నన్ను చాలినంత అపహాస్యంతో కొల్చుకతింటున్నాడు. నిజానికి ఆవిషయంలో ఆయనఏడ్పించటాలు నన్ను అంతగా బాధించవు-వాటికి అలవాటుపడిపోయినా. ఈజీవితంలో ప్రతిదానికి అలవాటైపోతారు..."

# మన యింగ్లాండు

శ్రీ. బి. టి. ఎం. రాఘవాచార్యులుగారు, బి. ఏ. బి. ఎల్., డి. ఇ

నాకష్టాలతో నేను అవస్థపడుతోన్నప్పుడు, నీఅవస్థ నేను గ్రహింపగలనా? రెండుపూట తిండిలేని కోటానుకోట్ల జనముగల యీదేశము, యితరదేశముల అవస్థను, అందులో యింగ్లండు యొక్క బాధలను, సుతరామూ గుర్తింపలేదు.

'యింగ్లండుకు బాధలా!' అని ఆశ్చర్యమును, వెకిలి నవ్వును వెలిపుచ్చి, హాస్యాస్పదముగా ప్రశ్నింతురు? నిజముగ, సూర్యుడస్తమించని ఆసామ్రాజ్యమాతకు బాధ లున్నవా?

దేవతాపురుషులవలెను, దేవకన్యలవలెను కనబడుచూ, చూచినంతవఱకు, మంచి మోటార్ల మీదను, ఒకటవ తరగతి రైలుబండ్లలోను, విమానముల మీదను, హోదాల మీదను, పరతంత్ర దేశీయుల ప్రణతుల మీదను సంచరించు ఆంగ్లేయదొరలను, దొరసానులను అనుదినము వీక్షించు మనదేశము, ఆదేశమునకు కష్టమున్నదను మాటయే ఒప్పుకొన జాలదు. కాని, దేశములన్నిటిలోను, ఏదేశముకూడా, ఏకాలమందును ప్రస్తుతము ఇంగ్లండు పడు నవస్థ పడుటలేదని మాత్రము తెలిసికొనుట మంచిది.

ఇంగ్లండుకు కష్టములు లేవా? తలచుకొన్నంతమాత్రమున గుండెల నదరఁజేయు దురవస్థల పరంపరలు కనుపించుచున్నవి. అందులో,— అప్పులున్న దర్జాపురుషునివలె— యింగ్లండు తన అవస్థలను ఇతరులకు విప్పిచెప్ప నవకాశములేని దుర్భరస్థితిలో నున్నది. అవస్థపడుటకన్న, అవస్థ లేనట్టు ప్రవర్తించుట—అంతకంటె పడుఅవస్థ యితరులు ఏమాత్రము తెలిసికొన కుండునట్లు ప్రయత్నించుట, మిక్కిలి జాలికరమైనది. ఇంగ్లండు నిజముగ నిట్టి స్థితిలో నున్నది.

అతిగొప్ప సామ్రాజ్యము. అంతకు తగినట్లు వైభవముగ కాలము గడుపవలెను. తనదేశీయుడైన ప్రతివ్యక్తియు సామ్రాజ్యపుదర్జాకు తగినట్లు జీవింపవలెను. తన సామ్రాజ్యవైభవ జీవితములకు తగినట్లు వాణిజ్య విజృంభణ, సైనిక, నావిక, వైమానిక ప్రాబల్యము, రాజ్యనీతి, సామ్రాజ్య నీతి, ఆర్థికనీతి, శాస్త్రప్రాబల్యము, వీటియన్నిటియందు సంతతకృషి సల్పు పోటిరాజ్యములలో తలమానికమువలె సర్వకాలములయందు కనబడవలెను. ఇది సామాన్యకార్య భారమా!

తనను జూచి, అసూయ ఈర్ష్యాస్పృక్కులను పఱపు దేశములును మనుజులేగాని, జాలిసానుభూతులు హృదయపూర్వకముగ నొసగుదేశములు గాని, దేశీయులుగాని లేరుగదా? తనయిక్కట్టులకు సహాయపడు సామర్థ్యతాశూన్యత అటుండ,—"అయ్యో యింగ్లండా! యింత అవస్థపడుచున్నావా? అమ్మా, ధైర్యము వహింపుము తల్లి," అనువారు లేరుకద! 'మిత్రమండలి, మిత్రమండలి' యని యెన్నిమార్లు తనలో తాను విశ్వసించి అనుకొన్నను, అవసరవిషయములలో నేతిబీరకాయవలెగదా! ఆలోచింపుడు— యీసమస్యాభావములు—ఒకవంక, వివిధదేశ సైనిక వాణిజ్య ప్రాబల్యము నరికట్టుటకు తాను నిపుణముగ, నెమ్మదిగ, నమ్రతా స్వభావముతో సూత్రములను నెమకుచుండవలెను. వేఱొక దిక్కు స్వయంకృషిచె తన అఖండ సామ్రాజ్య రక్షణకు, పరుల కగపడని సేనావాహినిని పెంపొందించవలెను. ఆవంక జీవనోపాధియగు వాణిజ్యవిజృంభణమును, యీ పోటీ రోజులలో, వెనుకంజ వేయనీయక విస్తరింపఁజేయవలెను. ఈదెస, అసంతృప్తిజెందు గొప్ప అధీనరాజ్యములను నిపుణతతోను, రాజ్యతంత్ర సూత్రములను తెగనీయక, నెట్టుకొని రావలెను గద! ఇట్టి తీవ్రసమస్యలు, నిత్యము కుప్పలుకుప్పలుగ ఉప్పతిల్లుచుండ, యింక ఆదేశమునకు అవస్థ లేదా!

ఆయుధ విసర్జనఘోష, అప్పుల సెగవేయు గాలి, కమ్యూనిజమ్, ఫాసిజమ్ తుపాను విజృంభ

ణాము, అమెరికా అతీతకౌశల్యము. ఫ్రాంసుజర్మ నీలవైషమ్యము, లీగ్ ఆఫ్ నేషన్సు నడుపు నిపుణత, రష్యా, జపాను, చైనా సమస్యలు—వీటితో పాటు లోపల, ఆఫ్రికా, యిండియా, ఐర్లెండుల గగ్గోలు, పనిలేనివారి సమస్య. యీవిధమైన గందరగోళపు ప్రపంచభారము, ఆచిన్న దేశమగు నింగ్లండు రోజును తనవీపున మోయుచున్నది.

యుద్ధ పరిసమాప్తి అయినను, యింగ్లండుకు యించుకంతయైన విరామములేదు. రావణాసురుని కోష్ఠమువలె, యుద్ధపరిసమాప్తియందు గుదయించిన, వర్సెలస్ సంధి, గంట గంటకు కొత్తబాధలను వెడజల్లుచున్నది. ఒక్క నిముసములో గుండెలు అవిసిపోవునంత ప్రపంచపు మార్పులు ఊడిపడి కల్లోల పఱచుచున్నవి. ఏ దేశమునకు, ఆదేశము, యికమీదట, స్వయమాధార స్వయం కృషిసూత్రములు తప్ప వేరొకమార్గములేగని లోన బాగుగ గుర్తెరిగి వ్యటుపడుచు, ప్రపంచమును మోహింపజేయుటకు మాత్రము, పైకి, వివిధ రాజ్యాంగ సభలు, అంతర్జాతీయ సమావేశములు, ప్రపంచ ఆర్థిక సమస్యా సమన్వయ సంఘములు, శాంతివాతావరణ యాత్ర సభలు, మొదలగు పెద్ద పెద్ద సభలకు హాజరై, గొప్పబాహుళ్య గీతములను నోటివెంటనుంచి అతిమధురముగ, మకరంద వాహినిని ప్రవహింప జేయుచున్నవి.

ఇంగ్లండునకు, నీపరిస్థితులు గొప్పచిక్కు తెచ్చిపెట్టినవి. నైసర్గిక దోషముచే, యింగ్లండు ప్రస్తుత కాలవాహినిలో, స్వయమాధారముపై కేవలము ఆధారపడజాలదు. ఎగుమతి దిగుమతులు ఇంగ్లండునకు జీవములు. ఆకారణమువలన, ఏదేశమునకు ఆదేశమే అను సూత్రావలంబనకు దేశములు గడగుచుండుటచేత, యింగ్లండు స్థితి దుర్భరమగుచున్నది. తనకు తగిన యాహారము, ప్రత్తి మొదలగు జీవితావశ్యకములను, యింగ్లండు కలిగించుకొనలేదు. తనకు కావలసినంత బంగారపు గని యింగ్లండుకు లేదు. ఇన్నిమాటలెందుకు— యింగ్లీషు దొరతనము తన దినచర్యలో వివిధ పరికరములను తానుపయోగించుకొనక తప్పదు.

అందుకనే— అడ్డులేని వాణిజ్యము (free trade) ఇంగ్లండు చాలాకాలమువఱకు పరమావధిగా పెట్టుకొని జరుపుకొనినది. కాని యుద్ధ సమాప్తి పిదప, "యెవరికివారే, యమునాతీరే" అని — ప్రతిదేశము, ఆ దేశ వ్యాపారాభివృద్ధికనువైన సుంకపుసూత్రములను అమలునబెట్టి పెంపొందించిన తరువాత అడ్డులేనివాణిజ్యసూత్రముమీద యింగ్లండు నిలువనేరదయ్యెను.

ఉన్న ముఖ్యావస్థ యేమనగా, —ఆంగ్లేయుని రోజు జీవితపుఖర్చు చాల యెక్కువ. చదువుల కొరకు యితరదేశములకు వెళ్లిన మనవారి అనుభవము ఏమంటే—ఒక్కొక్క ఆంగ్లేయవ్యక్తి జీవితపు ఖర్చులతో, సునాయాసముగ, యేబది పేదకుటుంబములు పట్టణజీవితములు కొనసాగించగలవట. ఆధీనరాజ్యములలో దొరలవలె తమ జీవితసూత్రము గడుపుకొనగలుగుటకు, ఎంత ముందెని ఎ పనిచేసినను, ఇంగ్లండులో వ్యక్తి జీవితపు ఖర్చుకు ఎక్కుడలేని డబ్బు చాలుటలేదు. అందుచేత యితరదేశములు తయారుజేయగలిగినట్లు యింగ్లండు వాణిజ్యవస్తువులను తయారుచేయజాలదు. ఆంగ్లేయ వాణిజ్యము విస్తరింపజేయుటకు, ప్రస్తుత స్థితిగతులలో యిది గొప్ప ప్రతిబంధకముగా నున్నది. ఉదాహరణమును ఆయిదణాల తక్కువధరకు మనకు యింగ్లండు తన Shaving Valet blades ను సప్లైయి చేయలేకపోయెను. ఆ అయిదు అణాలకు, అమెరికా తన బ్లేడ్లు అయినను అమ్మగలుగుచున్నది. దీనికి కారణము యింగ్లండు High cost of living & labour. వీటికితోడు, దేశము కొద్ది. నైసర్గికముగ యితర దేశములపై ఆధారపడియుండవలెను. స్వతంత్ర రాజ్యములన్నియు, తమ కారోగ్యమనే సూత్రములలో పడియున్నవి. తన దేశప్రజలలో మేధావంతులనందరిని యింగ్లండు, సామ్రాజ్య అంతర్జాతీయ రాజనీతి సమస్యలలో పూర్తిగ నియోగించినగాని వీలులేదు. అతి ప్రియమైన జీవితయాత్ర ఖర్చు, - లోన శత్రుసంచయము, వెలుపల శత్రువులు—అందరకును, యీ సామ్రాజ్యము ఇంత గొప్పదిగ నంగునిలువుండవలెననే కష్టము.

ఇట్టి స్థితిలో యింగ్లండు, తన ఆధీనదేశముల సహాయమునకై ప్రార్థించినదనిన తప్పేమి? సామ్రాజ్య గౌరవము నిలుపమని తల్లిదేశము తన

అనుంగు పిల్లలను కోరుట న్యాయముకాదా? ''మీ రక్తమొసగి నన్ను నిలబెట్టుము. అందరి రక్తము ఏకముగ ప్రవహించినగాని, సామ్రాజ్యమునకు బలముచాల''దని, ఆదేశించుటకు ఆమెకు హక్కు కలదు.

అట్లైన, అట్టోవాలో, మన అతుల బెనర్జి అవలంబనయందు అగపడు లోపమేమి? సామ్రాజ్యములో వివిధభాగములందు సామ్రాజ్యపుసరుకుల వాణిజ్యమునకు ప్రథమస్థాన మియ్యవలెను అను ఆమెకోరికను తాను సరే యనెను. అనగా: 5 అణాలకుతక్కువలేకుండా యింగ్లండుతన 'Valet Blades'ను అమ్మలేనప్పుడు, 5 అణాలకు తక్కువ లేకుండా అమెరికా తన బ్లేడ్లను మనదేశములో అమ్మకుండా చేయుటకు అంతకు దగిన సుంకము అమెరికా బ్లేడ్లమీద వేయుమన్నది. అంటె ఏమిటూ! అణా కన్న తక్కువ ఖరీదుకు వచ్చు అమెరికా బ్లేడులపై యిండియాలో దిగనిచ్చినందుకు వాటిమీద పావలాకన్న ఎక్కువసుంకము విధించి అమెరికాను 5 అణాలకన్న తక్కువకు అమ్మలేకుండా జేసి, తన బ్లేడ్లను కొనమన్నది. ఇంగ్లండు ప్రత్యామ్నాయముగా తానును, తన ఆధీనదేశము లున్నా కొంత సరుకు పోయము చేస్తా నన్నది. కేరు, రూపాయకన్న తక్కువధరకు మన గోధుమలు ఇంగ్లాండుకు ఎగుమతిచేయుట మనకు గిట్టుబాటు లేనియెడల, ఆ గోధుమలే, అమెరికా ఫ్రాంసులు అర్ధరూపాయకే అమ్మగలిగినచో, అమెరికా ఫ్రాంసు గోధుమలపై, యింగ్లండు, అర్థరూపాయకు రెట్టింపు సుంకము తగిలించి, మన గోధుమ ధరకన్నా తక్కువధరకు అమ్మలేనివిగ ఆ దేశములను చేసి, మన గోధుమలనే తనవారిచే కొనిపించెద ననుచున్నది.

ఇంగ్లండును జూచిన జాలి కలుగక మానదు. అట్టోవాలో యీ విధముగ నిర్ణయించుకొనుట కన్న యింగ్లండు చేయగలిగినమార్గము లేదు. రవ స్వయంరక్షణార్థము తన సామ్రాజ్యగౌరవ ఏకీభావమునకు తానీపని చేసికొనుట యెంతయు తగిన పని.

కాని యీ సూత్రము సామ్రాజ్య మొత్తమునకు శ్రేయస్కరమా? అవుననుకొన్నను, ప్రపంచశాంతికి యిది దారియా? స్వతంత్రరాజ్యములన్నిటికి యిది సవాలు కాదా? వాణిజ్య సుంకపుగోడకిది యినుపపూతకాదా? వాణిజ్యముపేర చెలరేగు అసహనజ్వాలలకు నిది యింధనముకాదా? పోటీ దుమారములో కారపుపొడి చల్లినట్లైనది.

ప్రపంచసమస్యల సందర్భము లెట్లున్నను కడు బీదదియు, దీనయునగు హిందూదేశము ఈబాధను మోయకలదా? 'తనకు మాలిన ధర్మము, మొదలు చెడ్డ బేరము' సామెతకదా? ఈ బలహీనయగు నబలదేశముపై, ఇంగ్లండు సామ్రాజ్యావసర నిమిత్తము, యింత గొప్పభారము మోపుటకు ముందు, కొంచెము ముందువెనుకలు చూడ వ ల సి న ది. పాపము—ఇంగ్లండుకు తప్పినదికాదేమో?

మనదేశమునకు మాత్రము—యథార్థము చెప్పవలెనన—యిది విశేషలాభకారి కాదు. ఎక్కువ డబ్బును వినియోగించి, మన బీదదేశీయులు, సామ్రాజ్యవస్తువులను కొనజాలరు. అదిమనదేశీయుల కొనుగోలుశక్తికి ఎంతయో మించినపని. ఇంక మన యెగుమతులకు కేవలము సామ్రాజ్యమే మార్కెట్టుగా యేర్పడినందున, కలుగు లాభము అతిస్వల్పము; నష్టము అపారము. మన ఎగుమతులు సకల దేశములకు అవసరమైన, జీవనాధారములగు raw products గాక ధరలకు బీదదేశ కృషి చేత తయారై యితరదేశములు అమ్మలేని చౌక ధరలకు అమ్ముడు పోగలవు. మన ఎగుమతి వాణిజ్యమునకు యింగ్లండు ఎప్పుడునూ పెద్ద ఖాతాదారుగ లేనే లేదు. ఇతర ఆధీనదేశములలో యింగ్లండునుంచి వాటికివచ్చు దిగుమతులు తక్కువయైనన్నూ, యింగ్లండుకు ఆయాదేశములు పంపు ఎగుమతులు హెచ్చుగా నుండుటచే, యింగ్లండు సదరు దేశపు ఎగుమతులపై అపేక్ష జూపి సుంకము లేకుండజేయుటకు ఆయధీనదేశములకు లాభకరమై యుండవచ్చును. కాని మనదేశపు విషయములో, యింగ్లండుకు చేయు ఎగుమతి అతిస్వల్పమున్నూ, యింగ్లండునుండి తెచ్చుకొను దిగుమతి చాలవిస్తారమున్నూ, అను విషయము గమనించవలెను. అట్టి స్థితిలో, యీసామ్రాజ్య సుంకపుహీనము యింగ్లండుకు విశేషలాభకారిగను, మన బీదప్రజలకు విశేషబాధాకరముగను నుండును. అంతేకాక మన చిరకాలపు ఖాతాదారులగు యితర స్వతంత్రదేశములు లేదా సుంకపు కట్టు

బొట్లవల్ల కోపము వచ్చి మన ఖాతాను వదులుకొని నచో మనకు కూడరాని నష్టము సంభవించును.

అట్టి స్థితిలో, యీ సామ్రాజ్యాభిమానము మనదేశమునకు తెచ్చిపెట్టిన త్యాగమునకు మన దేశము సిద్ధముగ నున్నదా ? చేయగలుగునా? అతులుడు చేయగలదనియే అనుకున్నాడు. రాజ ప్రతినిధిగారు ఫరవాలేదన్నారు. ప్రభుత్వసభ్యులు నామినేషన్ మెంబర్లు ఎక్కువ పలుకుబడియున్న ప్రస్తుత సామ్రాజ్యసభికులు ఏమందురో? త్యాగ శీలురును పామరులును అగు భారతీయులు, సామ్రాజ్యసంకటమును బాప యీ భారము మోయ నిచ్చగింతురా? ఈ సంవత్సరపు వాణిజ్యధోరణి యిందుకు ప్రత్యుత్తర మొసగవలెను. కరాచీ దిగుమతుల జోరుచూడ యీ త్యాగమునకు నోడిగట్టినమాటయే వాస్తవమేమో. మొన్న Angel & Co., King & Co., మొదలగు మన ఖాతాదుకాణములలోకూడా, జర్మను బ్లేడ్లుగాని, యింక యితరదేశపు బ్లేడ్లుగాని రాజాలవనియు, 'మన యింగ్లండు' Valet Blades నే కొని తీరవలెననియు మనకు భావిసూచన బోధించిరి. భారతీయులు జన్మతః త్యాగశీలురుకదా? త్యాగ శీలురు కాకపోయినను పామరులు చేయగలదేమి?

# ఆ అమ్మాయి సంగతి

(వినోది)

×

పుణ్యవతి తండ్రి యెవరో సమాజానికి తెలియదు. ఆమెకూ యీథిగా తెలియదు. తల్లిమాత్రం శూద్రజాతిలోని కల్లుగీయు కులానికి చెందింది. పుణ్యవతికి యిద్దరు అక్కలున్నారు. ఏ కారణాలవల్లనో ఆ యిద్దరు అక్కల్నీ భర్తలు వదిలిపెట్టారు-లేక వీళ్లే మొగుళ్లని వదిలేసేరో. మొత్తానికి ఆ యిద్దరు పడుచులు తల్లితోనే ఉంటున్నారు వాళ్లయింటికి ప్రత్యేకంగా మొగదిక్కులేదు. తల్లీకూతుళ్లూ కలిసి ఏదో తాటాకులువేసిన చిన్న గుడిసె వంటి యింట్లో కాపురం ఉండి చిల్లరవస్తువుల దుకాణమొకటి చిన్నది పెట్టుకొని దానిలోంచి వచ్చే కొద్దిలాభంలో బతుకుతున్నారు. పుణ్యవతి పెద్దక్కయ్యకి ఎలాగో గాని ఈ మధ్య కళ్లురెండు ఇంచుమించుగుడ్డి అయిపోయాయి పాపం! మొదటి కూతుళ్లిద్దరితోడి అనుభవంవల్లనో మరేకారణం చేతో, తల్లి పుణ్యవతిని చదువులో ప్రవేశపెట్టడం మంచిదనుకుంది. వాళ్లఊళ్లో చిన్నక్లాసులు చదివించారు. అనాథలని బీదలనీ నచ్చచెప్పుకోగా పిల్లకి చదువుకు స్కూలు జీతం అక్కర్లేకుండా పోయింది. పుస్తకాలూ ఎవరో దయగలవారు కొని యిచ్చారనుకోండి. తరవాత ఫస్టుఫారానికే ఏదో పెద్దఊరికి పంపిస్తే బాగుంటుందని, తమ ఊళ్లో పెద్దతరగతులూ, ఆడపిల్లల చదువుకి మంచి అవకాశాలూ లేవని అనుకున్నారు. అయితే పుణ్యవతి వేరే ఉండి చదువుకోడానికీ అందులోనూ పట్టణ జీవనానికీ అయ్యే ఖర్చు ఎలాగ పెట్టుకోగలరు? ఈ పిల్ల తండ్రిలేనిదనీ (orphan) అతి బీదదనీ పూర్తిగా చిన్నప్పుడే పెళ్లిచేస్తే దౌర్భాగ్యంవల్ల మొగుడు పోయిన వితంతుబాల అని ఏవేవో చెప్తూ దరఖాస్తు పెట్టించుకుంటే తమ ఊరికి పదహారుమైళ్లు దూరంలో ఉన్న పట్నంలోని ప్రభుత్వ బాలికా ఉన్నత పాఠశా

లలో సెకెండ్ ఫారంలోనికి scholarship విద్యార్థినిగా చేర్చుకున్నారు. విద్యా పుస్తకాలూ ఉచితంగా దొరకడమే కాకుండా స్కూలువా రిచ్చిన సహాయ వేతనంలో మిగిలే ఏకొద్ది రూపాయిలో బస-భోజనాలకిచ్చుకొని పట్టణంలో ఒక కోమట్లయింట్లో ఉండేది పుణ్యవతి.

పుణ్యవతి అప్పుడు పధ్నాలుగేళ్ల పిల్ల. ఈమెకి తన తరగతిలోనే ఉన్న స్నేహలతతో ఎక్కువ మైత్రి. స్కూలులో ఒకరిపక్కన ఒకరు కూచొని చదువుకోవడమే కాకుండా, ఆటల్లోను కాలక్షేపాలలోనూ సదా కలిసే ఉండేవారు. సాధారణంగా వీ ళ్లిద్దరిలోనూ ఒక్కరూ ఒంటిగా కనపడ్డం ఉండదు. ఏ సాయంత్రం చీకటి పడిపోతున్నప్పుడో రాత్రికి యింటికి వెళ్లిపోయినప్పుడు తప్ప పుణ్యవతి తీరిక సమయాల్లో తరుచు స్నేహలత యింటిదగ్గర కాలం గడిపేది. స్నేహలత కొక అన్నయ్య కేశవచంద్రుడున్నాడు పుణ్యవతీ, స్నేహలతలకు చదువులో హోమ్ వర్కులు చెయ్యడంలో అతడు చాలా తోడ్పడేవాడు. చదువుకోసంకంటే స్నేహసౌఖ్యం కోసమే ముఖ్యంగా పుణ్యవతి స్నేహలతఇంట్లో చాలసమయం గడిపేదనడం బహిరంగ రహస్యం. పుణ్యవతి, స్నేహలత గారి ఇంట్లోవిపిల్లలాగే అతి చనవుగా ఉండడం మొదలయింది. కేవలం స్కూలుచదువు గూర్చి మాత్రమే కేశవచంద్రుడి సహాయమనేకే గాక, పుణ్యవతి వీలుకలిగినప్పుడల్లా ఔచిత్యభంగం లేకున్నంతవరకూ కేశవునితో మాటలు కల్పించుకొని అతని సముఖాన్ని వర్తిస్తూండేది. వారిద్దరికీ ఏదో ఆత్మీయ బాంధవ్యం ఉన్న చాయలు వ్యక్తంగనూ అవ్యక్తంగానూ చూపరులకు గోచరమవుతూ ఉండేవి. ఏదో సందర్భాన్ని కల్పించుకొని, లేకపోతే, అవకాశం కలిగేటట్టు చూచుకొని, పుణ్యవతి అప్పుడప్పుడు ఏదో ఒకరోజు కేశవచంద్రుని యింట్లో భోజనంవేళ కూడిపోయి తన సహపంక్తికి పిలిపించుకొనేది మర్యాదకూ, లోపలినించి కలిగిన ఒక సరదాతోను, కేశవచంద్రుడు ఈమెను భోజనానికి ఉండక తప్పదని బలవంతం చేసేవాడు చెల్లెలిచేత గట్టిగా చెప్పించేవాడు. ఒప్పుకుని ఉండిపోయేది పుణ్య, (తన కసలు యిష్టమేగా!). భోజనంవద్ద యేదో కారణం యుక్తి యుక్తంగాచెప్పి, స్నేహ-కేశవుల మధ్య సీటమీదకూర్చుండేది. విలాసమయిన సిగ్గు తనముతో మధ్యమధ్య ముచ్చటగా మాటలు కలుపుతూ నెమ్మదిగా కొంచెం అన్నం తినేది పుణ్య. సదా చూచుకొని యితరు లెవ్వరూ తనని ఆట్టే కనిపెట్టనప్పుడు శ్రద్ధయిన చూపులు బరపేది చంద్రునిపై. వీరద్దరి ముచ్చటయిన ముక్తసరి ముద్దు సంభాషణలు, పరస్పరావలోకన విలోకనాలూ ముచ్చట గొల్పేవి గాని కొంచెంవింతగాను అవ్యక్త అనుమాన సంయుతంగానూ ఉండేవి కేశవచంద్రుని తల్లి మనస్సుకి. సమయోచితి కనిపెట్టి, మనస్సు నొచ్చుకోడని తోచిన సందర్భాలలో, తల్లి కేశవచంద్రుడితో ఇలా చెప్తూనే ఉండేది. "నాయనా, నువ్వు జ్ఞానం వచ్చినవాడివి. అది ఈడువచ్చిన పిల్ల. మనకీ దానికీ ఏవిధంగానూ బాంధవ్యంలేదు. లోకానికి బాగుండదు, మంచిది కాదు, నువ్వు ఆ పిల్లతో చనువుచేసుకోకు. హాస్యాలు చెయ్యడం,

సరసా లాడడం మొత్తానికి మంచిదికాదేమో'' అని. కేశవచంద్రుడు అంతా నెమ్మదిగా వినయంగా విని 'ఏమీ ఫరవా లేదులే, అమ్మా. ఇంతలోనే తప్పేముంది? దాపరికం లేని సన్నిహిత మైత్రివల్ల చనువుగా ఉంటాం. నేనంటే ఆ అమ్మాయికి చాలా యిష్టం అన్న సంగతి అనేక విధాల వెల్లడిచేస్తూనే ఉంది పుణ్యం. ఏదో మిష కల్పించుకొని నాతో మాట్లాడడానికి, నాచే మాట్లాడించడానికీ వస్తుంది. నెమ్మదిగాను గట్టిగాను రాగాలు తీస్తూ పాటలు పాడుతూ, నేను వింటున్నానో లేదో, శ్రద్ధచూపుతున్నానో లేదో అని జాగ్రత్తగా దొంగతనంగా ఓరచూపులతో కనిపెట్టుతుంది. లా నేదో నాచేతికందివ్వడమో, నాచేతుల నున్న మంచివస్తువుగాని ఉపయోగకరమగు పుస్తకంగాని చొరవ చేసి తీసుకోడమో చెల్లెలు స్నేహలత కంటె ఎక్కువ చనువుగా తీసుకుంటుంది. లేని పోని లజ్జ చూపించదు. అలాగని మితిమీరి పోదు. సహజమయిన లావణ్యమైన సిగ్గు సోయగం ఉంచుకుంటూనే ఉంటుంది. చేష్టలలో ఎక్కడా దొరికిపోదు. తప్పుపట్టడానికి వీలులేదు. అలాటప్పుడు ఆ యిద్దరికీ ఆనంద దాయకంగా వుంటే మా చేత చనవుగా ఉండరాదూ?'' అన్నాడు "నీ యిష్టం నేమో పెద్దదాన్ని సలహా చెప్పేను ఆలోచించు" అంది తల్లి కేశవచంద్రుడు నిదానంగా ఆమెముఖం కనిపెట్టి చూచాడు. తల్లి భావాలు గ్రహించాలని ప్రయత్నించాడు. తనకంటె హెచ్చు అనుభవజ్ఞానము గల్గి లోకపద్ధతి తెలిసిన మనిషి ఆమె అనే గౌరవం అతని మనస్సులో కాడనే ఉంది. కాని కొంత స్వతంత్ర భావాసక్తుడు కాబట్టి తనమాట నాన్న ప్రోత్సాహం లేనివాంఛ హెచ్చు

ఈ విధంగా అనేకరీతుల పుణ్యవతీ కేశవచంద్రుల ప్రేమ పెరుగుతూ స్నేహ మార్గాలను ద్రొక్కి ప్రణయపథాలకు దాటితీసింది అప్పుడప్పుడు ఏదో వంక బెట్టి రాత్రి చాల పొద్దుపోయేవరకూ ఉండి తనింటి పుణ్యవతి స్నేహలతగారి యింట్లో భోజనం వేళకూడా దాటిపోయినా కూడ కేశవచంద్రుడితో కలిసి భోంచేసేది. లేకపోతే సిగ్గు నటించి, అనవసరమని చెప్పి భోజనానికుండకో తప్పు కాకుండ గబెట్టడానికి మాత్రం కేశవునిసాయం కోరేది చీకటిపడి. ఆరాత్రివేళప్పుడు కేశవుడు తనతోకూడా ఒంటరిగా తన యింటిదాకా రావాలని ఆమె సరదా. సరే అని కేశవుడు మనస్సులో ఎంతో ఆనందిస్తూ సాయంవెళ్లి దిగబెట్టి వచ్చేవాడు తోవలో ఒకొకప్పుడు ఏమీ మాట్లాడకుండా ఏదో అనుమానమైనసిగ్గుతోనూ నిండిపోతున్న ఆనందానుభవంతోనూ ఎవరేమనుకొంటారో, ఏమనుకున్నారో, అనే భయధైర్యములతోనూ నడిచేసేవారు. ఒకొకప్పుడు సున్నితంగా ఏదో అన్యోన్యప్రశంస చేసుకుంటూ ఒకరికళ్లలోని భావాలను ఒకరుచదువు కునేవారు. అతనుతనని చూడకుండ ఆమె, ఆమె తనను చూడకుండా అతడును ఒకరి నొకరు దీర్ఘంగా పైనించి క్రిందిదాకా చూసుకుంటు ఉత్సాహంతో గబగబా నడిచేసేవారు. పుణ్యవతివుండే ఇల్లుచేరగనే చంద్రుడు ముసిముసిగా మెట్లెక్కి ఇంటివారినుద్దేశించి 'ఏమండోయ్, మీపుణ్యవతిని మాయింట్లో ఎక్కువసేపు వుంచేశాను. భోజనాలవేళా దాటిపోయింది, రాత్రయింది. తప్పు మాదే. ఆవిడ నేమీ అనకండి. నేను వెళ్తా' అని ఒక్కబిగిని గబగబా

పారంవప్పచెప్పేసి ఒక్కచూపుతోనే పుణ్యవద్దసెలవుతీసుకొని పరిగెత్తి యింటికి వచ్చేసేవాడు. ఊపిరితిరగనట్టు శీఘ్రదీర్ఘనిశ్వాసాలువిడుస్తూ రకరకాల భావాల తీవ్రత ఒత్తిడితో అతడు అనుభవించేవాడు మళ్లీ, యింటికిచేరుకున్నతరవాత, తాను ఆమెను గూర్చిన తలపులలోనే ఉన్నాడని యింటివాళ్లెవరూ అనుమానించకూడదని వెంటనే ఏదో పనిలోనో సంభాషణలోనో చదువులోనో మునిగిపోయేవాడు.

ఇట్లు వీరిసంబంధాలు ఇంచుమించు మూడేళ్లు సాగాయి. రానురాను పుణ్యవతీ స్నేహలతా కేశవ చంద్రులు తల్లిదండ్రుల అనుమతి పుచ్చుకొని సాయంత్రం వేళలు ఊరిబయటికి గాలి షికార్లు బయలుదేరే వారు. చాలాదూరం నిర్జనప్రదేశంలో నడిచేవారు. చీకటిపడి పోయిందాకా ఉండేవారు. ఏంటరి స్థలాల్లో కూర్చునేవారు. స్వతంత్రంగా హృదయపూర్వకంగా మనస్సులిచ్చి మాట్లాడుకొనేవారు స్నేహలత సంభాషణలో గట్టిది కాదు. లౌకికంలో అర్థ్జగ్రహసుది కాదు. చమత్కారం, వ్యంగ్యం, గూఢార్థాలూ ప్రయోగించడంలోగాని శీఘ్రంగా గ్రహించడంలోగని నిపుణ కాదు. స్వచ్ఛమైన మంచితనం గలది, హృదయశుద్ధి గలది, అమాయికురాలు అన్యుల్యయెడల చాల ప్రేమ గౌరవములు గలది. వీరు ముగ్గురి మాటలలో హెచ్చు మాట్లాడుకొనేది పుణ్యకేశవులే యని వేరే చెప్పక్కర్లేదు. సంభాషణాంశముల యందు చాల భాగం సౌందర్యము, స్వేచ్ఛ, ప్రేమ, విద్య వివాహ సంబంధ విషయములే. అనేకవిధాల విస్పష్టంగానూ అవ్యక్తంగానూ మాటలలోను బహువిధ భావ ప్రకటన మార్గాలలోనూ పుణ్యవతి కేశవ చంద్రునిపై అపరిమిత ప్రేమానురాగాలు కనబరచేది. ఆయన సన్నిధిలో ఆమె ముఖానికి అతివికాసం, ఆమెకు అతని ముందు మాట్లాడే అవకాశాలలో మంచి ఉత్సాహం, చురుకుతనం, గెలవితేటలూ, ఆయన పాడమంటే అలస్యం లేకుండా మనసార గొంతువిచ్చి కోకిల గానం చెయ్యడం వచ్చేవి ఆయన ఏకారణం చేతనైనా కోపంగా గాని చికాకుగా గాని విసుగుగాగాని ఇంకో ఆలోచనలో మునిగి గలవాడుగాగాని ఉంటే ఆమెకి ఓరిమి ఉండేదికాదు. సహించుకోలేక పోయేది. అసంతృప్తిగా ఉండేది. తనకేదో చిన్నతనమో నష్టమో కలిగిపోయినట్టు లుండేది. తనని గమనించకుండా, తనయందే మనస్సు తనపైననే దృష్టులు తనను గూర్చే మాటలు కేంద్రీకరించకుండా, ఆయన ఉండగలుగుతాడనే సంగతినే ఆమె ఊహించుటకిష్టపడదు. అంత గాఢ ప్రేమ ఉండేది ఆమెకి కేశవచంద్రుడిపై. తాను కేశవగారి యింటిదానిని కావలెనని కోరుచున్నట్లు ఆమె అనేకమార్లు అభిప్రాయం వెలిబుచ్చింది. అది తన హృదయవాంఛయైనట్లును, కాని కేశవవంటి సంప్రదాయము గల బ్రాహ్మణ యువకుడు తన్నువివాహమాడుట వట్టికల్ల అనియు, కేవల మసంభవమనియు నిరాశచేత అట్టి ప్రయత్నము, వ్యర్థము కాబట్టి ఆశను చంపుకొంటున్నాననియు ఆమె తెల్పింది... ఒకనాడు సాయంత్రం చల్లనివేళ సూర్యాస్తమయం అయిపోయి చీకట్లు వచ్చి తరువాత వెన్నెల కాంతులారంభమయినంత ఆలస్యం వరకూ మిత్రులు ముగ్గురూ పొలాల్లోకూర్చునివుండి పో

యారు. కాని ఆనాడు చిత్రమేమిటంటే స్నేహలతమాట ఏలాగున్నా పుణ్య-కేశవు లిద్దరూ భావభారముచేత ఎక్కువ మాట్లాడలేక పోతున్నారు. త్వరగానూ అతిస్పష్టంగానూ అన్ని సంగతులూ మాట్లాడేసుకొని హృదయభారం తగ్గించుకొని నెలల తరబడిగా ఆరంభమై పెరుగుతూవున్న మొగమాటపు సిగ్గును వదిలించుకొని యిద్దరు మనస్సులు ఒకటిచేసుకోవాలని కేశవచంద్రుడి మనస్సులో గాఢంగా వుంది. పుణ్యవతి ఆనాటి చూపుశోభలవలన, హావభావముల వలన, ఈమధ్య అవలంబిస్తూన్న వైఖరివలన, అట్టి ఘనీభవించిన కోర్కె గలదానివలెనే తో చింది. మనసు విప్పివేసి మాటలు ప్రారంభించేద్దామని ఆందరపడుతున్న కొలదీ కేశవుడికి మాటలు రావడంలేదు. ఏలా ఆరంభించాలో తెలియలేదు. గుండెదడ వచ్చింది. తడబడ్డాడు. అట్లే నిల్చిపోయి గట్టిగా చాలాసేపు అధోముఖుడై వుండి, కళ్ళల్లోకి చూడడం ఆరంభించాడు. ఆమె ముఖం సిగ్గుచేత ఎర్రవారింది కళ్ళుమూసేసింది తలవాల్చింది. నేలమీద కాలి బొటనవ్రేలితో రాయడం ఆరంభించింది, చేతులు రెండూ నులుపుకోడం మొదలెట్టింది. ఇలాగ నిశ్శబ్దంగా కొన్ని నిముషాలు గడచిపోయాయి. ఆ సునిశ్చేష్టమైన నిశ్శబ్ద గర్భితవాతావరణములో గల శరీరముల మధ్య మర్మమార్గము బూని కూర్చున్న ఆముగ్గురి ప్రత్యేక హృదయములలో ఏదో వర్ణింపలేని భావభరమో ఆవేదనయో నిండియుండెను. ఎవరు తెలుప పలుకురాదు, ఎట్టి నిస్సహాయనిశ్శబ్దత తొలగింపబడును, ఈ స్థితినుండి విముక్తి యెట్లు అని యెవరి మనస్సులలో వారు రహస్యముగ వితర్కించుకొనుచున్నారు. ఆఖరికి కేశవుడు దృఢనిశ్చయముతో, వణకుచున్నను పట్టుదలను తెల్పు గొంతుతో పుణ్యవతితో మాట్లాడిన దాని సారమిది మూడేళ్ళ క్రిందట స్నేహలతనెత్తుగా నువ్వు మాయింటికి రావడం ఆరంభించినప్పటినుంచీ నిన్ను చూస్తే నాకేదో అత్యానందంగా వుండేది. రానురాను మన స్నేహం ముదిరి **ప్రేమ**గామారింది. నిన్నొక్క మధ్యాహ్నాల్లో నాయందు చాల యిష్టమూ ప్రేమగౌరవాలు కనబరస్తూ వచ్చావు. నాహృదయం నియందు లగ్నమైంది. నాకీమధ్య ఏమీతోచడం లేదు. నీతో ఏకాలం అంతా ఒంటరిగా గడిపెయ్యాలని వుంటున్నది. నువ్వు లేని సమయాల్లోనూ, నువ్వు కనబడని వేళల్లోను నాకేమీ తోచకుండదు. ఆనందం వుండదు. చెప్తేనమ్మతావో లేదోగాని ఈ మధ్య కొన్నాళ్ళయి నాకు అన్నం సయించడం లేదు. నిద్ర బాగా పట్టడంలేదు ఏదేనా చదువుకొందామని కాలంగడుపుదామన్నా తోచడంలేదు. ఎంత శ్రద్ధగా చదువుదామన్నా ఒకోసప్పుడు చదివేదానిమీద దృష్టివుండదు. చదివేది అర్థంకాదు. ఎప్పుడూనీమీదే ధ్యాస్నూ, రాత్రులు నిదురించే కలలు రావడ**మున్నూ**, నువ్వూ ఈమధ్య కొన్నాళ్ళయి మనస్నేహము హెచ్చయి నాతోవాతె ఆనందపడుతున్నట్లు నేను కనిపెడుతున్నాను. మునుపు నాదగ్గిర ఏమున్న అమాయికపు చనువు యిపుడు లేదు. నీవు బాగా జ్ఞానంవచ్చిందానివై నావు సమాననంవస్తూంది. సిగ్గు హెచ్చుతున్నా నాతో మాటిమాటికి రావడం, నాతోనూల స్నేహలతతోనూ నాటకాలకీ, సినిమాలకి రావడం,

షికార్లు తిరగడం-యందు నీకు యిష్టం యెక్కువ అన్నప్పుడు నీకు నాతోడి సహవా
సంయందు అభిలాష అభివృద్ధిపొందుతూందని బుజువవుతూనేవుంది. ఎన్నాళ్ళు మనకీదా
గుడుమూతలు? నీవు వ్యక్తురాలివయ్యావు. నేనూ మంచి యౌవనవంతు డయ్యాను.
ప్రేమ స్థిరపడాలి. మన యొకరివల్ల ఒకరు వృద్ధిపొంది వికాసం గలవాళ్లం
కావాలి. నువ్వు లేని నాఒంటరిజీవితం సంపూర్ణం కాక వెలితిగా ఊరుకుం
టుందని నాకొద్దిపాటి అనుభవంవల్లే తెలుస్తుంది. ఇంక నీ సంగతా? నిగురించి జాగ్రత్త
పడేవాళ్ళే యెవ్వరూ లేరు. నీచదువూ నీఅందం నీయౌవనం అంతా ఎవరికోసం? నువ్వు
పాడితే ఆనందించి ప్రశంసించి సుఖానుభవం పొందేవాళ్ళుండొద్దు? ఎందుకిన్ని మాటలు?
హృదయపూర్వకంగా ఆత్మీయంగా నేను నిన్ను ప్రేమిస్తున్నాను. నీచిత్రం నామనస్సు
హ ఎప్పుడూ హత్తుకుపోయేవుంది. మనం వివాహం చేసుకొందాం. నాకు వున్నతవిద్య
యందూ కళలయందూ సంస్కారాలయందూ గాఢాభిమానం వుందనీ నేను వ్రాతగాణ్ణనీ
నీకు తెలుసుగదా? నీకు చదువుకోవాలని సంగీతం బాగా నేర్చుకోవాలనీ సంఘానికి
సేవచెయ్యాలనీ వాంఛలున్నట్లు చెప్తుంటావుగదా? నేను కొద్దిరోజుల్లో చెన్నపట్నం
వెళ్ళి స్థిరపడ బోతున్నాను. ఒక ఆఫీసులో అక్కడ ఒంటరి బ్రహ్మచారిబ్రతుకు నీరసం
గా నిరుత్సాహంగా వుంటుంది నాకు. మనం త్వరగా పెళ్ళి చేసుకుంటే చెన్నపట్నం వెళ్ళి
పోవచ్చు. నాకు వచ్చేజీతం మనకిచాలును. చక్కని చిన్నయింట్లో అందంగాను కులాశా
